# రాజీమార్గమే రాజమార్గం

ఆలేరు జూనియర్ సివిల్ రోడ్ జడ్జి సుర సుమలత



2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 12, ఫిబ్రవరి 2023 16 పేజీలు





2 లో..




## జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు..

# చర్యలు

మహిళా సంఘాలకు ప్రాధాన్యత

మండలానికి రెండు దుకాణాలు

స్త్రీ నిధి నుండి రుణాలు



ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేటి సమాజంలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, విద్యా రంగాలలో ముందు వరుసలో నిలుస్తున్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలన్నింటిని మహిళలు ఉపయోగించుకుని ఆయా రంగాల్లో రాణిస్తున్నారు. మహిళా సాధికారతలో భాగంగా పాలకులు కూడా మహిళా సం క్షేమానికి పలు పథకాలు ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నారు. దీంతో మహిళలు ముందుకు వచ్చి తమ తమ సామర్థ్యాలను నిరూపించుకుంటున్నారు. మహిళల్లో అక్షరాస్యత

నడిగూడెం, ప్రభాతవార్త : స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధి కోసం జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఒక్కొక్క మండలంలో రెండు జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా గ్రామీణా భివృద్ధిశాఖ అధికారులు నిర్ణయించారు. స్త్రీ నిధి నుండి ఒక్కొక్క దుకాణం ఏర్పాటుకు రూ. 3 లక్షలు రుణం ఇవ్వనున్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు గాను మహిళా సంఘాలకు జనరిక్ ఔషదాల దుకాణాలను ఏర్పాటు చేసుకు నేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుణాలను మంజూరు చేసి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది.

## మారని రజకుల..

# తలరాతలు

వెట్టిచాకిరినడుమ దుర్భర జీవితాలు

అటెక్కిన సంక్షేమ పథకాలు

గుండాల, ప్రభాతవార్త : ఎంతో మంది నేతలు మారుతున్నా.. రజకుల తలరాతలు మారడంలేదు. ఐదేండ్ల కోసారి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రజకుల అభివృద్ధికి తోడ్పతామని ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. అధికారంలోకి ఇలా వస్తూ అలా దిగిపోతున్నారే తప్ప రజకుల గోస మాత్రం తీర్చేనాథుడే కరవయ్యారన్న విమర్శలు వెలువెత్తున్నాయి. నేటి అధునిక సమాజంలో సైతం రజకులు తాతలు, తండ్రుల నుంచి సంప్రదాయకంగా వస్తున్న అనవాయితీని కొనసాగిస్తున్నారు. నేటికీ అనేక కుటుంబాలు వృత్తినే నమ్ముకోనే బతుకు బండిని కొనసాగిస్తున్నారు.

2 లో..



# ప్రోటోకాల్‌పై రగడ





2లో...

సాదాసీదాగా జిల్లా సర్వసభ్య సమావేశం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల శంఖుస్థాపన శిలాఫలకాల్లో పేర్ల నమోదులలో ప్రోటోకాల్ పాటించకుండా తమను అధికారులు అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని దేవరకొండ ఎంపిపి జానయ్యయాదవ్, పెద్దవూర ఎంపిపి అనురాధరెడ్డిలు జడ్పీ చైర్మన్ నరేందర్, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. దేవరకొండ ఎంపిపి జానయ్యయాదవ్ మాట్లాడుతూ అధికారులు పంచాయతీరాజ్ చట్టాన్ని తుంగలో తొక్కి



2లో...

## ఘనంగా నృసింహుని..

# నిత్య కల్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



# మాజీ ఎమ్మెల్యే అర్ధనగ్న ప్రదర్శన

కాలువ చివరి భూములకు నీరందించాలని డిమాండ్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త కరెంట్ కోతలు, పంటల బీమా, రుణమాఫి తదితర సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ 2లో..

# జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

శాతం పెంచడం, విద్యావకాశాలు కల్పించడం, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించడం ద్వారానే మహిళా సాధికారత సాధించవచ్చు. ఈ మేరకు అవకాశాలను సృష్టించడ ం, పలు స ంస్కరణలను తీసుకురావడంతో మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారు. స్థిరమైన అభివృద్ధి, మహిళా సాధికారతతోనే సాధ్యపడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా పలు సంక్షేమ, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తుంది. అందులోభాగంగానే మహిళా సమాఖ్యలను ఏర్పాటు చేసి అవకాశాలు కల్పించడం, పలు పథకాల అమలులో వారికి ప్రాధాన్యతనివ్వడం ఉపాధిలో భాగంగా రుణాలు మంజూరు చేయడం వంటి అవకాశాలు కల్పించడంతో ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు దోహదపడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, మహిళా సమాఖ్యలకు కేటాయించడం, కుట్టు శిక్షణ కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలులో మహిళలు ముందు వరుసలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికై జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఒక్కొక్క మండలంలో రెండు జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు నిర్ణయించారు. స్త్రీ నిధి నుండి ఒక్కొక్క దుకాణం ఏర్పాటుకు రూ. 3 లక్షలు రుణం ఇవ్వనున్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు గాను మహిళా సంఘాలకు జనరిక్ ఔషదాల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుణాలను మంజూరు చేసి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. పేదలు అధిక ధరలు చెల్లించి మందులు కొనుగోలు చేసుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. జనరిక్ మందుల దుకాణాల ద్వారా తక్కువ ధరకు మందులు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక బలోపేతానికి తోడ్పడుతుంది. మండలాల్లో ఈ దుకాణాలు ఎక్కడ ఏర్పాటు చేయాలో అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఒక దుకాణం మండల కేంద్రంలో, మరొకటి మేజర్ గ్రామపంచాయితీల్లో ఏర్పాటు చేసేలా అధికారులు ప్రయత్నిస్తున్నారు. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయ కూలీలు, పేదలు ఉంటున్న సంగతి తెలిసిందే. రోజు వారీ కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు. జబ్బులకు గురైతే అధిక ధరలు చెల్లించి మందులు కొనుగోలు చేసుకోవాలంటే ఆర్థిక భారం పడుతుంది.

ఈ నేపథ్యంలోనే జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన వారు మాత్రమే ఈ దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అర్హులు. సంఘ సభ్యులు, వారి బంధువులు ఎవరైనా డి. ఫార్మసీ, బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ అర్హత ఉండాలి. రుణం పొందాలంటే మహిళా సమాఖ్య తీర్మానం అవసరం. సంబంధిత అధికారుల అనుమతి ఉండాలి. తీసుకున్న రుణాలను ఐదేళ్లలోపు నెలవారీగా తిరిగి చెల్లించాలి. ఈ మేరకు అధికారులు గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్యలకు అవగాహన కల్పిస్తున్నారు. మందుల దుకాణాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు తక్కువ ధరలకు మందులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోనున్నారు.

# మారని రజకుల తలరాతలు

(మొదటి పేజీ తరువాయి..)

నేటికి గ్రామీణ ప్రాంతాల్లో అనేక కుటుంబాలు రజక వృత్తిని వదలేక జీవన పోరాటం సాగిస్తున్న కుటుంబాల పరిస్థితి కడుదయనీయ మారిన సంఘటనలు ఈ ప్రాంతాల్లో కోకోల్లాలుగా ఉన్నాయి. ఏన్నో ఏళ్ల నుంచి రాష్ట్ర రజకాబివృద్ధి సంస్థ చైర్మన్ టి.అంజయ్య సారథ్యంలో నిర్వహించిన అనేక ఉద్యమ పోరాటాల ఫలితంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో రజకులను వెనుకబడిన తరగతుల జాబితాల నుంచి ఏస్టీ వర్గాల జాబితాల్లో చేర్చుతున్నట్లు ప్రకటించారు. దీంతో రజకుల కుటుంబాల్లో కొండంత అనందం వ్యక్తం అయింది.ఇంతలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రతరం కావడంతో వారి కోరిక నేరవేరకుండానే మరుగునా పడ్డట్లయింది. స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో రాష్ట్రంలో ఉన్న 106700 మంది సభ్యులు గల రజకులను 15మంది సభ్యుల చోప్పున 7113 రజక సహకార సంఘాలుగా ఏర్పడగా వారికి సబ్సిడిపై మధ్యకాలిక రుణాలను మంజూరి చేశారు. ఇందులో ఒక్కోక్క సభ్యునికి రూ.10వేల వరకు అందించే ఏర్పాట్లు చేశారు.ఇందుకుగాను ప్రత్యేక ప్యాకేజి కింద రూ.25 కోట్ల కేటాయించడంతో పాటు రాష్ట్రంలోని 2134 రజక ప్రాథమిక సహకార సంఘాలకు గాను దోబి ఘాట్ల నిర్మాణాలకు రూ.50 కోట్లను మంజూరి చేయడంతో ఈ వర్గాల ప్రజలకు కొంత ఉపశమనం కలిగినట్లయింది.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో రజకుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అశించిన ఫలితం లేకపోవడంతో అనేక కుటుంబాలు తీవ్ర సంక్షోభవంలో కొట్టూమిట్టాడుతున్నాయని జిల్లా రజక సంఘం నాయకులు కొడపర్తి భాస్కర్ అవేదన వ్యక్తం చేశారు.వృత్తి నిర్వహణలో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన భాదిత కుటుంబాలకు అదుకోవాలనే మహోన్నత లక్ష్యంతో జనవరి 31,2004న భీమా పాలసీని ప్రవేశపెట్టింది.ప్రమాదవశాత్తు చనిపోతే అ భాదిత కుటుంబాలకు భీమా ప్రీమియం అందేది. ఈ పాలసీ గడువు సైతం 30 జనవరి 2009తో ముగిసింది.ఇప్పటీకి గ్రామీణ ప్రాంతాల్లో రజక వృత్తి అనేక కుటుంబాలు వృత్తి అదారపడి జీవనం గడుతున్నాయి. ఏ ఇంట్లో శుభ కార్యలు జరగాలన్న రజకుల సేవలు లేనిది ముందుకు అడుగులు వేయలేవు.గతంలో లక్షల రుపాయలతో నిర్మించిన దోబీ గాట్లు సైతం నీటి వసతులు లేక నిరూపయోగంగా మారిన సంఘటనలు ఉన్నాయి.

నేడు రజకులు చేసిన ఇస్త్రీ దుస్తువులనే వేసుకోని పెద్దరీకంగా చలమణి అవుతున్న నేతలు ఎంతో మంది ఉన్న రజకుల తలరాతలు మాత్రం మార్చడంలేదని రాష్ట్ర రజక అబివృద్ధి సంస్థ నాయకులు కోడపర్తిభాస్కర్ అవేధన వ్యక్తం చేశారు.ఇతర చేతి వృత్తుల తరహాలో రజక వృత్తిదారులకు డ్రైక్లింగ్ మిషన్లు,ఇస్త్రీ పెట్టేల మంజూరి, భీమా సౌకర్యం,బట్టలు ఊతకడానికి కావాల్సి న నీటి సౌకర్యం కల్పించడంతోపాటు రజకులను ఏస్టీలో చేర్చుతూ స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే అమలు చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాజీమార్గమే రాజమార్గం

ఆలేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

క్షణికావేశంలో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్న వారికి న్యాయం చేసేందుకు న్యాయస్థానాలు కల్పించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు జూనియర్ సివిల్ రోడ్ జడ్జి సురసుమలత అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె కక్షిదారులనుద్దేశించి మాట్లాడుతూ దేశంలో అన్ని కోర్దలలో పెరుగుతున్న కేసులను తగ్గించేందుకు లోకదాలత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, పరిష్కరించదగిన కేసులను ఇందులో ఇరు వర్గాల సమ్మతి మేరకు కేసును తొలగించడం జరుగుతుందని దీనికి సంబంధించి పైకోర్టులో అప్పిలుకు అవకాశముండదని అన్నారు. కక్షిదారులు ఏళ్లకేళ్ల కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలయాపనతో పాటు ఆర్థికంగా వారికి నష్టం జరగదని, కోపతాపాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ కక్ష బూనే బదులు రాజీపడి సంతోషంగా ఒకరినొకరు పలకరించుకునే అవకాశం కలిగించడమే లోక్ ఆదాలత్ ఉద్దేశమని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోని సంతోషంగా జీవించాలని విజ్ఞప్తి చేశారు.



లోక్ అదాలతో ద్వారా తాము లబ్ది పొందినట్లు తమ సన్నిహితులకు తెలపాలని, గ్రామాల్లో ఈ విషయమై ప్రచారం చేయాలని కారులకు తెలిపారు. జిల్లా లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేర రమిత సమాజ స్థాపనకు అందరూ కలిసి ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదగని శ్రీహరి, న్యాయవాదులు సీస శ్రీనివాస్, వంగరి శివకుమార్, కేవీ ప్రసాద్, హరి కృష్ణ, రావుల రవీందర్‌రెడ్డి, సాయికృష్ణ, సంతోష్, రవికుమార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

ఆలయంలో శనివారం ప్రత్యేక పూ జలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని త రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మిన ర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రోటోకాల్‌పై ఎంపిపిల రగడ

(మొదటి పేజీ తరువాయి..)

ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమకు మండలంలో అవమానం జరిగేలా చేస్తున్నారని తెలిపారు. ఆయనకు మద్దతుగా పెద్దవూర ఎంపిపి అనురాధరెడ్డి కూడా ఇదే విధంగా స్పందించారు. నియోజకవర్గాల్లో ఎంపిపిలు నచ్చని చోట ఎమ్మెల్యేలు ప్రోటోకాల్‌పరంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ఇట్టి విషయంపై జిల్లాలోని అన్ని మండలాల ఎంపిపిలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ విషయంలో తమకు న్యాయం జరగకపోతే తన పదవికి రాజీనామా చేస్తానని దేవరకొండ ఎంపిపి హెచ్చరించారు. ఒకానొక దశలో జడ్పీ చైర్మన్, దేవరకొండ, పెద్దవూర ఎంపిపిల మధ్య వాగ్వివాదం జరిగింది. జడ్పీ చైర్మన్ మీ మైక్ కట్ చేస్తానని వార్నింగ్ కూడా ఇచ్చారు. అయినా సభ్యులు తగ్గలేదు. కలెక్టర్ జోక్యం చేసుకుని అట్టి సంఘటనకు భాద్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీటీసిలు, ఎంపిపిల రగడతో సమావేశం రసాభాసగా మారింది. రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడా కూడా తాగు, సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని ప్రజాప్రతినిధులు కోరారు. జిల్లాలోని అన్ని మారుమూల గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని ఆయా మండలాల జడ్పీటీసిలు అధికారులను కోరారు. యాసంగి సీజన్‌లో పంట విస్తీర్ణం పెరిగినందున దానికి తగ్గట్లుగా విద్యుత్‌ను అందించి పంటలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ, బిఆర్ఎస్ జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, ఆయా మండలాల జడ్పీటీసిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### కెసిఆర్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం:

జడ్పీ చైర్మన్, బండా నరేందర్‌రెడ్డి కెసిఆర్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం. జిల్లాలో రైతులు వేసుకున్న ఏ ఒకక్క పంట ఎండిపోకుండా కాపాడుతాం. వ్యవసాయానికి కరెంట్ సరిగా అందడం లేదనడం సరికాదు. విద్యుత్ సరఫరా విషయంలో ఒకటి, రెండు రోజులు సమస్యలు తలెత్తాయని అవి వెంటనే పరిష్కారమయ్యాయి. వేసవి దృష్ట్యా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రజలకు తాగు నీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి. ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం.

### ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు: కలెక్టర్, వినయ్‌కృష్ణారెడ్డి

జిల్లాలోని మండల స్థాయిలో ఆయా పనుల శంఖుస్థాపనలో అధికారులు ప్రోటోకాల్ విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మండల స్థాయి కార్యక్రమాల్లో అధికారులు ఎంపిపిని సంప్రదించి ప్రోటోకాల్ అమలు చేయాలి. మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కావాలని సూచించారు. గైర్హాజరయ్యే అధికారులు ఎంపిపి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. నూతన పనులకు జడ్పీటీసి, ఎంపిపిలకు ప్రాధాన్యత ఇవ్వాలి: బడుగుల లింగయ్య యాదవ్, రాజ్యసభ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నూతనంగా ఇచ్చే అభివృద్ధి పనుల్లో జడ్పీటీసిలు, ఎంపిపిలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వేసవి దృష్ట్యా విద్యుత్, తాగు, సాగు నీటి సమస్యలు తలెత్తకుండా ఆయా రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక రివ్యూను నిర్వహించాలి. దేశంలో గర్వించదగ్గ పథకం మిషన్ భగీరథ అన్నారు. రూ. 45 వేల కోట్లతో కెసిఆర్ దీనిని రూపకల్పన చేసి రాష్ట్ర ప్రజలకు ఇంటింటికి మంచి నీరు అందిస్తున్నారు. మిషన్ భగీరథ ట్యాంకులను రెండు నెలలకొకసారి శుభ్రం చేయాలి. జాతీయ రహదారులపై ఉన్న అండర్ ప్రాసెస్‌లను శుభ్రపరచాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే అర్ధనగ్న ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. అనంతరం నీరందక ఎండిన వరి పొలాలు పరిశీలించి మాట్లాడుతూ కెసిఅర్



ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కెసిఅర్ నేడు కరెంట్ కోతలు విధిస్తూ రైతుల జీవితాలతో అడుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలతో తమ పంటను కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వారబందీ ఎత్తివేసి కాలువ చివరి భూములకు నీరందించేలా నిరంతరం నీటి విడుదల చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫి అమలు చేయక వడ్డీ బారం రైతులపై పడుతుందన్నారు. బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించి రుణమాఫి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్‌గౌడ్, మోహన్‌రెడ్డి, భాస్కర్, మంద రవి, కాకునూరి రవి, చల్లా రాములు, శ్రీను, రాములు, వెంకటేశ్వర్లు రవి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌లు ఉపయోగపడతాయని, లోక్‌అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ అన్నారు. జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమం సందర ్భంగా శనివారం కోదాడ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ వల్ల కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్‌అదాలత్ కార్యక్రమ ఉద్దేశ్యం ఇదేనన్నారు. రాజీపడతగిన కేసుల్లో కక్షిదారులు రాజీ చేసుకుని ప్రశాంత వాతావరణం నెలకొల్పాలన్నారు. ఈ సందర్భంగా పలు కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున, ప్రధాన కార్యదర్శి సిలివేరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె అబ్దుల్ రహీమ్, ఏజీపీ ఎంవిఎస్ శాస్త్రీ, లోక్ అదాలత్



సభ్యులు అక్కిరాజు యశ్వంత్, సీతారామరాజు, సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, గట్ల నర్సింహరావు, ఉయ్యాల నర్సయ్య, ఎస్‌కె నజీర్, జానీపాషా, శరత్‌బాబు, గంధం కోదండపాణి, కోడూరు వెంకటేశ్వరరావు, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ శివశంకర్, పలువురు ఎస్‌ఐలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల శ్రేయస్సు కోసం సంఘాలు పనిచేయాలి

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

న్యాయవాదుల సంక్షేమం, శ్రేయస్సు కోసం న్యాయవాద సంఘాలు పనిచేయాలని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం కోర్టులో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృత్తిలో మెళకువలు తెలిసేలా న్యాయవాదుల సంఘాలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. కొత్తగా వృత్తిలోకి ప్రవేశించే వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్



అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె అబ్దుల్ రహీమ్, ఏజీపీ ఎంవిఎస్ శాస్త్రీ, సభ్యులు గట్ల నర్సింహరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, దొడ్డా శ్రీధర్, కోడూరు వెంకటేశ్వరరావు, సెగ్గం వెంకటచలం, చెన్నా బాలయ్య, ఆవుల మల్లిఖార్జున్‌రావు, సామా నవీన్, తాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీరందక ఎండిపోతున్న వరి పొలాలు

**అనంతగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



సాగర్ నీరు అందకపోవడంతో పంట పొలాలు పూర్తిగా ఎండి పోతున్నాయని, ఈసారి పంట చేతికి వస్తుందో రాదోనని ఆందోళన చెందు తున్నామని ఖానాపురం, లక్ష్మీపురం రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. మండలంలోని ఖానాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 50/39లో గల సుమారు 45 ఎకరాలు పంట పొలాలు పూర్తిగా నీరు అందకపోవడంతో ఎండిపోతునా న్నయని పేర్కొన్నారు. సాగర్ ఎడమ కాలువ నీటిని కొద్ది మోతాదులో వదిలినప్పటికీ నడిగూడెం మండల కేంద్రంలో కాలువ మరమ్మత్తుల వలన చివరి పంట పొలాల వరకు చేరుకోకపోవడంతో పంటలు ఎండుతున్నాయన్నారు. ఇదే విషయమై సంబంధిత ఎన్నెస్పీ ఏఈను ఫోన్ ద్వారా రైతులు సంప్రదించినప్పటికీ స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చొరవ తీసుకుని పంట పొలాలకు నీరు అందేలా చూడాలని స్థానిక రైతులు వేడుకుంటున్నారు.

## ఉపాధ్యాయ సంఘాల నాయకుల సంతాపం

**నడిగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సీనియర్ సభ్యులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యలకా నారాయణరెడ్డి మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార ్యదర్శి బొల్లు రాంబాబు, మండల శాఖ అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య, యలకా రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, వెంకటేశ్వర్లు తదితరులు సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## పోస్టర్ల ఆవిష్కరణ

**మునగాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత మాదిగలను మోసం చేసిందని వికలాంగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం కాసిం అన్నారు. ఈ నెల 13న హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లు విషయంలో జాప్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తుందన్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల పీరయ్య, చింత సతీష్, ఎలమర్తి రాము, ఎండి రజియా, పెద్ది భిక్షపతిగౌడ్, ముత్తినేని సురేందర్, సోమపంగు శ్రీకాంత్, నూకపంగు గురవయ్య, సైదమ్మ, రవి, నాగి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రాములు ఆశయసాధనకు కృషి చేయాలి

**మునగాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మామిడి రాములు సంస్మరణ సభను శనివారం మండలంలోని కొక్కొరేణిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మామిడి రాములు క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసి గ్రామంలో ప్రజల మన్ననలు పొందారన్నారు. మామిడి రాములు అకాల మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కారన్యక్రమంలో ముల్కలపల్లి రాములు, చందా చంద్రయ్య, దేవరం వెంకటరెడ్డి, ముత్యాలు, వట్టెపు సైదులు, వీర్ల రమేష్, రావులపెంట వెంకన్న, వక్కవంతుల ప్రభాకర్‌రావు, రేఖ లింగయ్య, రావులపెంట బ్రహ్మం, దేవరం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**మునగాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో స్వయంకృషి స్వచ్ఛంధ సేవా సమితి ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రి వారి సౌజన్యంతో శనివారం ఉచిత కంటి, వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 100 మందికి కళ్లద్దాలు, 250 మందికి మందులు పంపనీ చేశారు. 55 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీష్మారావు, సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నెమ్మాది సంజీవ, డైరెక్టర్లు నెమ్మాది వేణుమాధవ్, సోమయ్య, జిల్లేపల్లి జాషువా, దేవరంగుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలతో నష్టపోతున్న రైతులు

**నడిగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

రోజు రోజుకు విద్యుత్ కోతలు పెరుగుతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ అన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలతో బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పైర్లు ఎండిపోతున్నాయన్నారు. రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం త్రీ ఫేజ్ విద్యుత్ ఐదు గంటలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. పెద్ద ఎత్తున రైతులు ఆందోళనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం సక్రమ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు విద్యుత్ సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న జనగాం జిల్లా పాలకుర్తిలో ప్రారంభించే పాదయాత్రను విజయవంతం చేయాలని మండల సిఐటియు అధ్యక్షుడు మల్లెల వెంకన ్న, గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్. నాగరాజు కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాదయాత్రను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో కార్మిక చట్టాలు సక్రమంగా అమలు జరగడం లేదని వారు ఆరోపించారు. పాదయాత్రకు పెద్ద ఎత్తున కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## రూ. 25 వేలు విరాళం

**నడిగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. గ్రామానికి చెందిన వీరవెల్లి శంకర్‌రావు విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తె తారకేశ్వరి రూ. 25 వేలు విరాళం ప్రకటించినట్లు ట్రస్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య తెలిపారు. భోజనశాల నిర్మాణానికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమలో పసుపులేటి భిక్షం, గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి

# ఉన్నతస్థాయికి ఎదగాలి

### -మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్



*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

ఈనెల 20 నుండి పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను విజయవంతం క్రికెట్ పోటీల కరపత్రాన్ని శనివారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ క్రికెట్ క్రీడకు విశేష అదరణ పెరిగిందని, క్రీడాకారులు నైపుణ్యంతో అడి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. నిర్వాహకులు మహమ్మద్ అతిఫ్ మాట్లాడుతూ టెన్నిస్‌బాల్‌తో నిర్వహించే పోటీల్లో ప్రథమ బహుమతి రూ.60వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలతో పాటు కప్ అందించనున్నట్లు తెలిపారు. అసక్తి గల క్రీడాకారులు తమ జట్టు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్వి రాష్ట్రకార్యదర్శి ఎండి షోయబ్, నిర్వాహకులు ఎండి అబ్రార్, ఇర్ఫాన్, లల్లు, సోను, రప్పు, జియా తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ కులాల అందరం ఏకమై స్వరాజ్య సమరం చేద్దాం



*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

సబ్బండ కులాల అందరం ఏకమై స్వరాజ్య సమరం చేద్దామని దళితశక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్‌మహారాజ్ అన్నారు. పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర శనివారం మిర్యాలగూడ మండలం చింతపల్లి, గూడూరు, కిష్టాపురం, కొత్తగూడెం గ్రామాల్లో కొనసాగిన సందర్భంగా అయా గ్రామాలల్లో డిఎస్పి జెండాలు అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాజకీయాలు చేయడం అగ్రకుల రెడ్డి, రావు, కమ్మ,కాపుల సొత్తు కాదని, రాజకీయాలు చేయడం బిసి,ఎస్సి,ఎస్టిల సొత్తు అన్నారు. మిర్యాలగూడ నాగార్జునసాగర్ కింద అయకట్టు సాగులో బిసి, ఎస్సి,ఎస్టిలు పండించే పంటలతోనే ప్రపంచానికి అన్నం దొరుకుతుందన్నారు. అణగారిన కులాలు రక్తమాంసం చిందిస్తేనే పంటలు పండుతున్నాయన్నారు. మన కుటుంబంలోని పిల్లల కోసం ఏ విధంగా అయితే జీవన మనుగడ యుద్ధ చేస్తామో సమాజ శ్రేయస్సు కోసం అట్టడుగు కులాల వారందరం కలిసి పని చేయాలన్నారు. సూర్య కిరణాలు, గాలి, నీరు ఎవరి సొత్తు కాదని, అలాగూ భూమి అందరికి సమ పంపిణీ కావాలనే అంబేద్కర్ అశించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు బుజ్జి, ప్రవీణ్‌ముదిరాజ్, అశోక్, డిఎస్పి జిల్లా నాయకులు గిరి, ఎల్లయ్య, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలి

*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

బిజెపి సిద్ధాంతకర్త, ఏకాత్మమానవతా వాద ప్రతిపాదకుడు భారతీయ జనసంఘ్ సంఘటనా కార్యదర్శి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం దీన్‌దయాల్ 55వ వర్ధంతి పురస్కరించుకొని బిజెపి మిర్యాలగూడ పట్టణ శాఖ అధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సోషలిజం, కాపిటలిజం మధ్య సంఘర్షణలో సమాజానికి ఏకాత్మ మానవతా వాదమనే కొత్త భావన అందించి సమ సమాజ స్థాపనకు అంతోద్యయ సూత్రాన్ని ప్రతిపాదించి ప్రజల మధ్య చక్కటి సంబంధాలకు బాటలు వేసిన మహానీయుడు అని కొనియాడారు. చిట్ట చివరన ఉన్న వ్యక్తిని కేంద్రంగా చేసుకొని పాలన సాగించాలని ప్రతిపాదించిన గొప్ప మానవతావాది



ఉపాధ్యాయ అన్నారు. వారు నిర్దేశించిన మార్గంలో నరేంద్రమోడీ ప్రభుత్వం నిరుపేదలను ఉద్ధరించడమే లక్ష్యంగా వందలాది సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, అసెంబ్లీ కనీ్వనర్ రతన్‌సింగ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, సరిత, అశోక్‌రెడ్డి,

## ప్రమాదవశాత్తు జారిపడి ఉపాధ్యాయుడు మృతి



*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు మెట్లపై నుండి కిందకు జారిపడి ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ ఒన్‌టౌన్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమావత్ జంజూనాయక్(42) అనే వ్యక్తి మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కాగా భార్య హైద్రాబాద్‌లో పిల్లలను చదివిస్తూ అక్కడే ఉంటుండగా జంజూనాయక్ ఒక్కరే ఇక్కడ ఉంటున్నారు. ఈ క్రమంలో మెట్ల సమీపం లోని ఉన్న కంటే గోడ తక్కువ ఎత్తులో ఉండడంతో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు జారీ కిందపడి మృతి చెందారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసు లు వివరాలు సేకరించారు. అతని భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివతేజ తెలిపారు.

## రెండు తులాల బంగారం

*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

ఇంటి యాజమాని నిద్రిస్తున్న సమయంలో కిటికి బోల్డు విరగొట్టి..మెయిన్ డోర్ ద్వారా ఇంట్లోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం, నగదు అపహరించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. స్థానిక కృష్ణమానస కాలనీలో కొండూరు భద్రమ్మ కుమారుడు చార్టెడ్ అకౌంటెంట్ నాగరాజు ఈనెల 7న పనుల నిమిత్తం హైద్రాబాద్‌కు వెళ్లారు. కాగా భద్రమ్మ ఒక్కరే ఇంటి వద్ద ఉన్నారు. ఈ క్రమంలో ఈనెల 10న రాత్రి సుమారు 10:30గంటల అనంతరం భద్రమ్మ నిద్రకు ఉపక్రమించింది. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు కిటికి ద్వారా ఇంటి డోర్ తెరిచి బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం బిస్కెట్, నగదు చోరీకి పాల్పడారు. ఘటన స్థలాన్ని రూరల్ ఎస్ఐ, క్లూస్‌టీమ్ పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు. లక్షా 75వేలు

## నిరుద్యోగులకు మంచి అవకాశం



*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

నకిరేకల్ మాజి శాసన సభ్యులు, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ఆధ్వర్యంలో నికరేకల్‌లో ఈ నెల 12 న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు మంచి అవకాశంగా భావించి సద్వినియోగం చేసుకోవాలని మండల టీఆర్ఎస్ నాయకులు మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్ నిరుద్యోగులను కోరారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం నిర్వహించే ఈ కార్యక్రమంల ద్వారా అనేక మంది నిరుద్యోగ కుటుంబాలలో వెలుగుల నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.7వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న యువతీ యువకులు సంబంధిత ప్రచార పోస్టర్లపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఎంపికైన వారికి నియామక పత్రాలను అందిస్తారు

## 2 లక్షల 50వేల ఎల్‌వోసీ అందజేసిన సాదం సంపత్‌కుమార్



*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 11:*

మాడుగులపల్లి మండలం అవంగాపురం గ్రామానికి చెందిన రాయించు శోభ అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతుండడంతో సమసయను ఎమ్మెల్యే నోముల భగత్ దృష్టికి తీసుకోని రాగా తక్షణమే మెరుగైన వైద్యం మేరకు 2,50,000 ఎల్‌వోసీ ఇప్పించారు. శనివారం హాలియా ఎమ్మెల్యే కాన్యంపు కార్యాలయంలో బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, కోఅప్షన్ మెంబర్ చాపల సైదులు, సర్పంచ్‌లు శ్రావణ్, రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లార్దుమాత పండుగ




*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 11:*

హాలియా మున్సిపాలిటీలోని నిర్మల చర్చిలో నిర్మల మాత పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చిలో చెన్నుపాటి డొనిమిక్ సహాయంతో 2 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన లార్దుమాత గుహను బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం చర్చిలో ఫాధర్ మార్నెని బాలరాజు లార్దుమాత దర్శనాన్ని వివరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీను, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, రావుల లింగయ్య, రావిళ్ల చెన్నయ్య, చర్చి పెద్దలు వెంకట్‌రెడ్డి, డొనిమిక్, బాలస్వామి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాల్వలో పడి బాలిక మృతి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 11:*

ప్రమాదవశాత్తు కాలుజారీ రాజవరం మేజర్‌లో ఇరిగిదిండ్ల కీర్తన(9) బాలిక మృతి చెందిన సంఘటన అనుముల మండలం పంగవానికుంట వద్ద





ఉన్న రాజవరం మేజర్‌లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పంగవానికుంటకు చెందిన ఇరిగిదిండ్ల సైదులురేణ/క దంపతుల కూతురు కీర్తన శనివారం సెలవుకావడంతో గ్రామం గుండా వెళ్లే రాజవరం మేజర్ వద్దకు వెళ్లిందని అక్రమంలో కాలుజీర మేజర్‌లో పడి మృతి చెందింది. గమనించిన స్థానికులు పాప మృతదేహాన్ని బయటకు తీశారు. కీర్తన పంగవానికుంట ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతుంది. కీర్తన మృతితో తల్లితండ్రుు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇటీవల జాతీయ రహదారి వెడల్పులో భాగంగా మేజర్‌ను కూడా వెడల్పుగా బ్రిడ్జీ కట్టారు. గతంలో మేజర్‌కు ఇరువైపులా మెట్లు నిర్మించారు. ప్రస్తుతం మెట్లు నిర్మించలేదని గ్రామస్థులు అవేదన వక్తపరుస్తున్నారు.

సీతారాంరెడ్డి , బంటు గిరి, చిలుకూరు శ్యామ్, రామచంద్రారెడ్డి , శేఖర్, భాషా, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితాలో బీసీ కులాలను చేర్చు తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలి

### జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్

*డిండి, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్న వాల్మీకి బోయలతో పాటు బేదర, కిరాత, మాలి, తలయారి, చుందు వాల్లు, కాయితీ లంబాడా, బాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీ తెగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం డిండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో పాలక పార్టీల ఓటుబ్యాంకు రాజకీయాల కోసం ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలిపేందుకు ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ పెంచకుండానే గత నెలలో కొత్తగా 15 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు ద్రోహం చేసిందని ఆరోపించారు. వాల్మీకి బోయలను ఎస్టీలో కలిపేందుకు 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రా యూనివర్సిటీ ఆంత్రో పాలజీ డిపార్ట్మెంట్ ద్వారా సర్వే చేయించారని అందులో వాల్మీకి బోయలను గిరిజన తెగల లక్షణాలు లేవని ఆ నివేదిక తేల్చి చెప్పిందని తెలిపారు. ఎస్టీ జాబితాలో కొత్త కులాలను కలపడం, తొలగించడం కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు ఉంటాయి. కానీ కేంద్ర ప్రభుత్వం సైతం ఈ సూత్రాలను పాటించకుండా ఇష్టానుసారం ఎస్టీ జాబితాలో కొత్త కులాలను కలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం ఇటువంటి చర్యలకు పాల్పడుతు న్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపకుండా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన సంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.



## ఎమ్మెల్యేను విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు: చైర్మన్



*ఆలేరు, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య హెచ్చరించారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక చైర్మన్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలతో యాదాద్రి అభివృద్ధి జరిగితే జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆటో కార్మికులకు, రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన బాధితులకు తొందర్లో ఎమ్మెల్యే శుభవార్త తెలియజేస్తారని చెప్పారు. మరోసారి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాద పాక నాగరాజు, జిల్లా గ్రంథాలయం బాలస్వామి, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేషం, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, జల్లి నరసింహులు, ముదిగొండ శ్రీకాంత్, చిమ్మి శివమల్లు, ఎండి ఫయాజ్, అంజన్ కుమార్, బింగి గణేస్, మన్నే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం



*ఆలేరు, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై ద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి కోట్లాది మంది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన మతోన్మాది హమారా ప్రసాద్ మాట్లాడినటువంటి మాటలకు వ్యతిరేకంగా బిఎస్పీ అధ్యక్షులు వల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంకు జిల్లా అధ్యక్షులు హాజర్త మాట్లాడుతూ హమర ప్రసాద్‌కు మరణ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఆలేరు పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, జిల్లా మహిళ కన్వీనర్ సంతోష, సరిత, జిల్లా కన్వీనర్ అజయ్, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీశైలంగౌడ్, భువనగిరి నియోజకవర్గ మహిళా కన్వీనర్ రజిత, లావణ్య, ఆలేరు మండల అధ్యక్షులు నవీన్, రాజాపేట మండల అధ్యక్షులు ప్రకాష్, గుట్ల మండల అధ్యక్షులు వెంకటయ్య, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్, సెక్టర్ అధ్యక్షులు శ్రీకాంత్, కొమురయ్య, గోలనుకొండ గ్రామ ఉపాధ్యక్షులు స్వామి, జాన్ శ్రవణ్, శ్రీకాంత్, ఇంద్రనవీన్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందజేత



*బీబీనగర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):* బీబీనగర్ మండలం రావిపహాడ్ గ్రామానికి చెందిన బానోతు అనిల్‌కుమార్ ఆల్ ఇండియా షార్ట్ పుట్(జాతీయ స్థాయి) పోటీలకు ఎన్నికైన సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో అందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యామ్‌సుందర్‌రావు సమకూర్చిన రూ.10 వేలను శనివారం అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనపర్చి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వెంపటి సుదర్శన్, చెవ్వగోని గణేష్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరుప్పల శ్రీధర్, దేవరుప్పల పృధ్వీ రాజ్, ఐటి సెల్ జిల్లా కో-కన్వీనర్ గోరుకంటి శివకుమార్ తదితరులున్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన బీబీనగర్ పోలీసులు



*బీబీనగర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):* ఆర్థికపరమైన ఇబ్బందులతో కలత చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తిని పోలీసులు కాపాడిన సంఘటన శనివారం బీబీనగర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత 18 సం.రాలుగా బీబీనగర్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కుటుంబంలో ఆర్థికపరమైన సమస్యలు తలెత్తడంతో మండల కేంద్రంలోని రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సమీప బంధువులకు సమాచారం ఇవ్వగా వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా రైలు పట్టాలపై గాలింపు చర్యలు చేపట్టి వ్యక్తిని కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు హరి, సతీష్, నరేష్‌లను ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు అభినందించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):* చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో ఈ నెల 5వ తేదీన మోటార్ సైకిల్ అదుపు తప్పి చెట్టుని ఢీకున్న ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన మంత్రి సత్తిబాబు(30) ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుని మామ మూడెడ్ల వెంకటేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## హ్యూమెన్ రైట్స్ నియోజకవర్గ జాయింట్ సెక్రటరీగా సంతోష్‌గౌడ్



*తుంగతుర్తి, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* మండల కేంద్రానికి చెందిన గునిగంటి సంతోష్‌గౌడ్‌ను హ్యూమెన్ నియోజకవర్గ జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ శనివారం జాతీయ మానవ హక్కుల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో, మండలాలలో కమిటీ పూర్తిచేసి విద్య, వైద్య, ఆరోగ్య, న్యాయ, రెవెన్యూ సమస్యలపై స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంతోష్‌గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరాం నవీన్, జిల్లా సోషల్ సర్వేస్ ప్రెసిడెంట్ వీరస్వామి, నగేస్, బేతోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల ద్వారానే గురవయ్య ఆశయాలు సాధిద్దాం



*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* మాజీ సీపీఎం ఉమ్మడి తుంగతుర్తి, సూర్యాపేట డివిజన్ కార్యదర్శి దనియాకుల గురవయ్య 24 వర్ధంతిని నాగులపాటి అన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య చిత్రపటానికి ఆయన సతీమణి మాజీ సర్పంచ్ దనియాకుల లక్ష్మమ్మ పూలదండతో శ్రద్దాజలి ఘటించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి 11న సూర్యాపేటలో కాంగ్రెస్ హంతక మూట అతి కిరాతకంగా దారికాసి గురవయ్యను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చనిపోయి 24 సంవత్సరాలు కావస్తున్న నేటికి జెండా ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నామని అన్నారు. రానున్న కాలంలో పేద ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని అప్పుడే గురవయ్య ఆశించిన ఆశయాలు నెరవేర్చిన వాల్లం అవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యం, వెంకన్న, దనియాకుల శ్రీను, సైదులు, వెంకన్న, సతీష్, బిక్షం, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం ఇవ్వాలి



*ఆలేరు, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* ప్రజా పంపిణీ వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యాన్ని ఇవ్వడం లేదని బీజేపీ సీనియర్ నాయకులు బందెల సుభాష్ అన్నారు. శనివారం పలు చౌక దుకాణాలు సందర్శించి పలు సమస్యలు తెలుసుకుని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం కరోనా సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ పేదలకు ఉచితంగా బియ్యం అందించింది అందరికీ విదితమేనని ఈ సంవత్సరం కూడా జనవరి నుండి డిసెంబర్ వరకు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పౌరునికి ఐదు కిలోల చొప్పున ఏడాది పాటు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఇది ప్రధాని మోదీ ఘనత అని అందుకు భిన్నంగా తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం కరోనా సమయంలో ఇచ్చామని గత రెండు నెలలుగా ప్రతి ఒక్కరికి చొప్పున ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా పేద ప్రజలు ఆకలితో అలమటించేల వ్యవహరిస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రావలసిన బియ్యాన్ని పంపిణీ చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు.

## పేదవారికి వాసవి క్లబ్ కోదాడ చేయూత

కోదాడ రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, జోన్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య, సభ్యులు దేవరశెట్టి శంకర్‌రావుల సౌజన్యంతో శనివారం కట్టకొమ్ముగూడెం రోడ్డు రాజీవ్‌నగర్‌లోని వాసవి సెంటర్‌లో నివాసం ఉంటున్న కటకం ప్రభాకర్, అనసూర్య దంపతుల ఆర్థిక పరిస్థితిని గుర్తించి 50 కెజిల బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా విజయశేఖర్, పైడిమర్రి సతీష్, చుండూరు నాగమల్లేశ్వరరావు, రంగా కోటేశ్వరరావు, గుడుగుంట్ల సాయి, బండారు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్‌రావు, వెంపటి రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ బలిదాన్ దివస్

కోదాడ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ బలిదాన్ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కనగాల వెంకట్రామయ్య మాట్లాడుతే దీన్‌దయాళ్ త్యాగాల ఫలితమే దేశం అభివృద్ధికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, సీనియర్ నాయకులు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, వంగాల పిచ్చయ్య, అంబటి సుధాకర్‌రెడ్డి, మునగాల శ్రీనివాస్, మహేశ్వరి, నాగేంద్రచారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

శాలిగౌరారం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి కొనసాగుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని ఆకారం గ్రామంలో రూ. 5 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందాల సమరంరెడ్డి, ఎంపిటిసి మాశెట్టి చంద్రకళ, ఉపసర్పంచ్ పోతుగంటి భిక్షపతి, వలిశెట్టి యాదయ్య, పొనగోని శంకరయ్య, బసవరాజు, జెర్రిపోతుల కృష్ణయ్య, పొడిశెట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

హాస్పిటల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎఐటియుసి నిరంతరం పోరాడుతుందని ఎఐటియుసి, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ క్యాలెండర్‌ను నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం నిత్యం యూనియన్ అండగా నిలిచి పోరాడుతుందన్నారు. హాస్పిటల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెనిన్, పెరుమాళ్ల ఎల్లమ్మ, మేకల యాదగిరి, భాగ్యమ్మ, దేవేందర్, సైదాభీ, జయమ్మ, మంగమ్మ, నాగమణి, అండాలు, మంగమ్మ, సీత, పద్మ, పావని తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారు: చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చాడ కిషన్‌రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపి పదవులు అనుభవిస్తూ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏనాడు పట్టించుకోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఆయన కంటికి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ పార్టీ అధినాయకుడు రేవంత్‌రెడ్డి ప్రగతి భవన్‌ను పేల్చేయాలని బహిరంగంగా ప్రకటించారని కోమటిరెడ్డి మాత్రం కళాశాలకు, ఆసుపత్రులకు ప్రగతి భవన్‌ను కేటాయించాలని పేర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్వలాభాల కోసం వాగ్దానాలను గాలికి వదిలేసి పార్టీ అధినాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతూ అభివృద్ధిని గాలికి వదిలేసిన నేత కోమటిరెడ్డి అని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో కార్పోరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తూ ఉమ్మడి జిల్లాకు రెండు మెడికల్ కాలేజీలు తీసుకువచ్చి వాటిని ప్రారంభించి కూడా దాదాపు మూడు సంవత్సరాలు కావస్తుందన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నల్లగొండను దత్తత తీసుకుని ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. ఇప్పటికైనా కుటిల బుద్ధిని మార్చుకుని ప్రభుత్వానికి, నల్లగొండ అభివృద్ధికి సలహాలు, సూచనలిచ్చి మీ గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి నారబోయిన భిక్షం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలే వెంకటాద్రి, ముక్కామల వెంకన్న యాదవ్, నారి నరసింహ, ఎస్‌కె లతీఫ్, కర్నాటి మల్లేష్, కట్టా శ్రీనివాస్, కంచర్ల శ్రవణ్ గౌడ్, కొండాపురం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఎరుగండ్లపల్లి ఉన్నత పాఠశాలలో మండల లెప్రసీ నోడల్ అధికారి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మైకో బ్యాక్టీరియం లెప్రయ్ అనే బ్యాక్టీరియా వలన ఈ వ్యాధి వస్తుందన్నారు. రోగి దగ్గడం, తుమ్మడం ద్వారా గాలిలోకి తుంపర్ల ద్వారా ఈ బ్యాక్టీరియా విడుదల ఆరోగ్యవంతులు పీల్చుకున్నప్పుడు వారిలోకి ప్రవేశిస్తుందన్నారు. ఫలితంగా శరీర భాగాల్లో స్పర్శ, నొప్పి లేని తెల్లని రాగి రంగు మచ్చలు ఏర్పడతాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా చేతులు, కాళ్లలోని కణజాలాలు దెబ్బతిని కాళ్లు, చేతి వేళ్లు ఊడిపోవడం జరుగుతుందని ఫలితంగా అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. తాము చేసుకోలేకపోవడం వలన జీవనోపాధి కోల్పోయే అవకాశం ఏర్పడుతుందని, వారి ద్వారా ఈ వ్యాధి ఇతరులకు కూడా వ్యాపించే అవకాశం ఉన్నందున వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి వారిని వైద్యాధికారిచే పరీక్ష చేయించి వ్యాధి నిర్ధారణ అయినచో వారికి మల్టీ డ్రగ్ థెరపీ చికిత్స అందించి వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేయబడతాయన్నారు. వ్యాధి లక్షణాలు, చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఫైమీన్, ఆశాలు యాదమ్మ, ధనమ్మ, టీచర్లు, విద్యార్థులు మాలతి, మృణాళిని, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త




పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి దాతలు సహకరించడం అభినందనీయమని ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో గన్నవరపు సూర్యవంశీ పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు రాజశేఖర్, శారదలు ఆర్థిక సహాయం అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి ఆదుకోవడంతో మానసిక సంతృప్తి ఉంటుందని, పేదల ఆకలి తీర్చేందుకు దాతలు చొరవ తీసుకుని ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ రంగా ముక్తేశ్వరరావు, సభ్యులు బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, వంగవీటి లోకేష్, కాలంగి వెంకటేశ్వర్లు, రామారావు, రాధాకృష్ణమూర్తి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాసరావు, రేపాల బ్రహ్మాజి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ ఎరువులు విక్రయిస్తున్న

### మన గ్రోమోర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాధు

మర్రిగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



కల్తీ ఎరువులు విక్రయిస్తున్న మండల కేంద్రంలోని మన గ్రోమోర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల పరిధిలోని నామాపురం, అజిలాపురం, భట్లపల్లి, వట్టిపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు మండల వ్యవసాయాధికారి స్పందనకు ఫిర్యాధు చేశారు. కల్తీ ఎరువుల వినియోగంతో వరి పొలాలు, ఇతర పంటలు దెబ్బతింటున్నాయన్నారు. కల్తీ ఎరువులు విక్రయిస్తున్న మన గ్రోమోర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచుకట్ల సుభాష్, వెంకటేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో శనివారం లింగమంతులస్వామి దేవాలయ పునరుద్ధరణలో భాగంగా కోదాడలో మునుపెన్నడూ లేని విధంగా అతి పెద్ద 8 పిన్ డిజె బ్యాండ్, విజయవాడ అమ్మవారి దేవతా కళారూపాలు, రకరకాల నృత్యాలు, వాయిద్య కళాకారులను పిలిపించి అతి పెద్ద ఊరేగింపు ఏర్పాటు చేసి కోదాడ జాతరకు వచ్చిన వారిని మంత్రముగ్దులను చేసిన లిఖిత ఆర్కేడ్ ఎండి పందిరి రాజశేఖర్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, చల్లా విజయశేఖర్, పైడిమర్రి సతీష్, రంగా కోటేశ్వరరావు, గుడుగు ఒట్ల సాయి, బండారు శ్రీనివాసరావు, వెంపటి రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కేసుల రాజీ వలన స్నేహపూర్వక వాతావరణం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)



కక్షిదారులు తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా వారి మధ్య ఉన్న శతృత్వ భావం తొలగిపోయి స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని సీనియర్ సివిల్ జడ్జి జిటా శ్యామ్‌కుమార్ అన్నారు. స్థానిక కోర్టులో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సివిల్ వివాదాలు, కుటుంబ వివాదాలు మూలంగా క్షణికావేశంలో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడటం ద్వారా చాలా మంది కేసుల్లో ఇరుక్కుంటున్నారని ఆయన చెప్పారు. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్న కేసులలో కోర్టుకు చెల్లించిన ఫీజును తిరిగి కక్షిదారులకు అందజేస్తామన్నారు. అలాగే సమయం, డబ్బు ఆదాఅవుతుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి సాకేత్‌మిత్ర మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో జారీ కాబడిన అవార్డ్‌పై అప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడంద్వారా కోర్టులలో పేరుకుపోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించినట్ల వుతుందన్నారు. బ్యాంక్ అప్పులకు సంబంధించి లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా బ్యాంక్‌లకు చెల్లించవలసిన అప్పు నుండి రాయితీ పొందవచ్చన్నారు. కాగా లోక్ అదాలత్‌లో 39 క్రిమినల్ కేసులు, 17 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. ఈ కార్య క్రమంలో లోక్ అదాలత్ సభ్యులు కమతం నాగార్జున, కొట్టు సురేష్, దొంతిరెడ్డి నారాయణరెడ్డి, చన గాని మహేష్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, చల్లా కృష్ణయ్య, మీసాల అంజయ్య, రామినేని వెంకటేష్, జక్కుల నవీన్, శ్రీనునాయక్, శంకర్‌నాయక్, ఉదారి యాదగిరి, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐ వెంకటరెడ్డి, కోర్టు సిబ్బంది శ్యామ్‌కుమార్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు నిలపని అంబులెన్స్ ఎందుకు

తిరుమలగిరి ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను తీసుకు వెళ్లడానికి అంబులెన్స్ సరైన సమయంలో రాకపోవడంతో మరణాలు చోటు చేసుకుంటున్నాయని, సరైన సమయానికి అంబులెన్స్ రాకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారని వైఎస్ఆర్‌టిపి అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న ఆరోపించారు. శనివారం తిరుమల గిరి మండలం వెలిశాల గ్రామ సమీపంలో కారు, స్కూటర్ ఢీ కొన్న సంఘటనలో సరైన సమయంలో అంబులెన్స్ రాకపోవడంతో అటునుండి వస్తు న్న ఏపూరి సోమన్న ప్రమాదం జరిగిన చోటుకు చేరుకొని క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఎక్కించుకొని ఆ స్పత్రికి తర లించారు. ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రమాదాలు జరిగిన వెంటనే తీసుకువెళ్లడానికి 108 వాహనాలను ఏర్పాటు చేశారని, ప్రాణాలు కోల్పో కుండా ఉండటానికి ఏర్పాటు చేసే నేడు సరైన సమయంలో 108 వాహనం రాలేదని, నేడు తన సొంత వాహనంలో క్షతగా త్రులను తీసుకెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వైఎస్ఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాహనాలు సరైన సమయంలో రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయయంలో సరైన సమ యంలో వచ్చి ప్రాణాలు కాపాడేదని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని 108 సేవలు సరైన సమయంలో అందేవిధంగా చూడాలని కోరారు.

## సోమప్ప జాతర ఏర్పాట్లపై పరిశీలన

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మండలం బూర్గులతండా గ్రామపంచాయితీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో ఈనెల 16 నుండి 20వరకు నిర్వహించే మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను శనివారం ఎస్ఐ నవీన్‌కుమార్, సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈనెల 18న మహా శివరాత్రి సందర్భంగా ఉమ్మడినల్లగొండ జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న దైవ దర్శనం క్యూలైన్లు, దుకాణాల ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ కోసం ఎంపిక చేసిన స్థలాలను ఎస్ఐ నవీన్‌కుమార్ పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు అనంతు శ్రీనివాస్, పెండెం సైదులు, వస్కుల సుదర్శన్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఈనెల 12న ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మున్సిపాల్టీ రోడ్డు, విద్యానగర్‌లలో విద్యుత్ స్తంభాల మార్పిడి చేపట్టినందున ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కంటి వెలుగు విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్, గోవిందపురంలలో సోమవారం నుండి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 8వ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య ధనుంజయ్ కోరారు. శనివారం గోవిందపురంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమంతో అందరికీ మేలు కలుగుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి ముందస్తు ప్రణాళికతో విజయవంతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ సూపర్‌వైజర్ ఇందిరాల రామకృష్ణ, సావిత్రి, శ్రీదేవి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)



అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అమరవీరుల స్మారకభవనంలో నిర్వహించిన మండల కమిటి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఇండ్లు, ఇండ్లస్థలాలు, డబల్ బెడ్‌రూం ఇండ్ల కోసం మండలవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా శాంతియుతంగా ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అసంపూర్తిగాఉన్న బూరుగడ్డ, సీతారాంపురంలో డబల్ బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులకు ఇండ్లను మంజూరు చేయాలన్నారు. అసెంబ్లీ సమావేశాలలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి స్థలం ఉన్నవారికి రూ.3 లక్షలు ఇస్తామని ప్రకటన చేశారని,ప్రభుత్వం తక్షణమే పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటిసభ్యులు చింతకుంట్ల వీరయ్య, నూకల లక్ష్మీనర్సింహ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చందాల భిక్షం, షేక్ ఖాసిం, సిద్దెల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నిడమనూరు, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌లు ఉపయోగపడతాయని, లోక్‌అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి స్వప్న అన్నారు. జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమం సందర్భంగా శనివారం స్థానిక కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ వల్ల కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్‌అదాలత్ కార్యక్రమ ఉద్దేశ్యం ఇదేనన్నారు. రాజీపడతగిన కేసుల్లో కక్షిదారులు రాజీ చేసుకుని ప్రశాంత వాతావరణం నెలకొల్పాలన్నారు. ఈ సందర్భంగా పలు కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా 63 కేసుల్లో రాజీ కుదరగా. 126 కేసుల్లో జరిమానా చెల్లించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హాలియా సీఐ గాంధీనాయక్, సాగర్ సీఐ నాగరాజు, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం వీరయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీని విస్మరిస్తున్న బిఆర్ఎస్

మర్రిగూడ, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

రైతులకు పంట రుణాలను మాఫీ చేయడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరిస్తుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలను సంవత్సరంలో ఏకకాలంలో లక్ష రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేస్తానని సీఎం కెసిఆర్ చెప్పి నాలుగు సంవత్సరాలు దాటినా నేటికీ చేయలేదని విమర్శించారు. దీంతో రైతుల ఖాతాలను ఎగవేతదారుల జాబితాలో చేర్చిందని ఆరోపించారు. 2023-24 చివరి బడ్జెట్‌లో కూడా రైతుల పంట రుణాలను మాఫీకి సరైన నిధులు కేటాయింపు చేయలేదన్నారు. సుమారు రూ. 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీకి అవసరం కాగా కేవలం రూ. 6385 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో పెట్టారని విమర్శించారు. సరిపడా నిధులు కేటాయించి రైతుల రుణమాఫీ నిధులు విడుదల చేసి లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకటయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పగడాల లింగయ్య, మండల కార్యదర్శి పుప్పాల యాదయ్య, చిన్న మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షురాలిగా యశోద

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సూర్యాపేట మహిళ అధ్యక్షురాలిగా పట్టణానికిచెందిన మర్రి యశోదరెడ్డిని నియమిస్తూఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, హుజూర్‌నగర్ నియోజక వర్గ ఇంఛార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు నియమించారు. శనివారం ఈ మేరకు ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రి రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తితో పేదరికం దూరం

నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

వ్యవసాయక దేశమైన భారతదేశంలో పాల ఉత్పత్తిని పెంచినట్లయితే గ్రామీణ ప్రాంతాలలో పేదరికం తొలగిపోతుందని వైద్యాధికారులు, వ్యవసాయరంగ నిపుణులు పేర్కొంటున్నారు. యాదవులకు గొర్రెలు, మత్స్యకారులకు చేపపిల్లలు అందిస్తున్నట్లుగానే వ్యవసాయ కార్మికులకు, ఇతర కుటుంబాల వారికి పాడిగేదెలను అందించినట్లయితే గ్రామీణ ప్రాంతాలలో పేదరికం తొలగిపోతుంది. గతంలోని ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు, రైతులకు పాడిగేదెలు అందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం, సిఎం కెసిఆర్ ప్రజలకు రైతులకు, రైతుకూలీలకు పాడి గేదెలను సబ్సిడిపై లోన్ అందించి ఆదుకోవాలని రైతు కూలీలు కోరుతున్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, పంచామృతాభిషేకములు, సహస్రనామార్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరి నాధుని నర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహూకరణ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



అడ్డగూడూరు మండలంలోని డి రేపాక గ్రామంలో ఎస్ఎస్‌సీ 2016–2017 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ కబడ్డీ పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాజీ మార్కెట్ చైర్మన్, క్రీడా వాలంటీర్స్‌కు రాపోలు యాదగిరి దుస్తులు క్రీడా దుస్తులు బహుకరణ చేశారు. ఈ సందర్భంగా చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాజీ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. క్రీడాలు శరీర దారుఢ్యంకు దోహదపడతాయని అలాగే స్నేహభావం పెరుగుతుందని ఆయన అన్నారు. కబడ్డీ క్రీడా గ్రామీణ ప్రాంతానికి చెందినదని, యువత అన్ని క్రీడల్లో రాణించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కంచర్ల చలపతి రెడ్డి, బలెంల మధు, బైరు లింగయ్య, చిప్పలపల్లి సైదులు, సూరారం రాజు, ముకెర్ల సైదులు, బందెల పెద్ద కిష్టయ్య, చిప్పలపల్లి నరేందర్, సూరారం నవీన్, బందేల చిన్న కిష్టయ్య, బోనాల నరేందర్, ముక్కెర్ల మచ్చగిరి, కమిటీ సభ్యులు నాగరాజు, ప్రశాంత్, డి.అనిల్, ఎం.అనిల్, నవీన్, జానీ, సీహెచ్.నవీన్, ఉదయ్, తరుణ్, గణేష్, రాజేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్నటువంటి ప్రతీ జిల్లాకి రూ.కోటి చొప్పున రూ.33కోట్ల నిధులు కేటాయించాలి. సేవాలాల్ మహారాజ్ జయంతి, తీజ్ సందర్భంగా లంబాడ బంజారా ఆడపడుతచులకు, లంబాడా వేషదారణ అద్దాల వస్త్రాలను ప్రభుత్వం ఇంటికి అందించాలని, ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్, భవాని మాతల ఆలయ స్థాపనకు భూమి కేటాయించాలి. ధూప, దీప, నైవేధ్యం అందిస్తున్నటువంటి బంజార లంబాడా భావోజిలకు, సాధుసంతులకు ప్రతినెల గౌరవ వేతనంగా రూ.10వేలు అందించాలి. బంజారా, లంబాడాల తీజ్ ఉత్సవాలకు రూ.50కోట్ల నిధులు కేటాయించాలి, ప్రతీ జిల్లాలో, ప్రతీ నియోజకవర్గంలో బంజారా, గిరిజన భవన నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పిఎసిఎస్ వైస్ చైర్మన్‌ను సన్మానించిన గొంగిడి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన కొంద్ర ముత్యాలును శనివారం హైదరాబాదులోని తమ నివాసంలో డిసిసిబి చైర్మన్ గొంగొడి మహేందర్రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిడి నరసింహరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు, నాయకుడు భూక్య రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించి ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

**-బొల్లు యాదగిరి**

మోత్కూరు, ప్రభాతవార్త :



పేద, బడుగు, బలహీనవర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం రోజున సీపీయం పార్టీ రాగిబావి గ్రామం శాఖ సమావేశం ఎన్నవెంకట్‌రెడ్డి అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలి ఓట్ల రాజకీయాలు చేస్తు న్నాయని, కేంద్ర బడ్జెట్‌లో రైతాంగాన్ని పేద, బడుగు, బలహీ నవర్గాలకు నిధులు కేటాయింపుల్లో నిరాశ ఎదురైందని, సీసీఐ సంస్థకు బడ్జెట్‌లో నిధులు తగ్గించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్ధమవుతుందని తెలిపారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1970లో సీఐఐ సంస్థను ఏర్పాటు చేసి, బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తూ వస్తుందని, పత్తి రైతులు ఆందోళనకు గురి అయ్యే అవిధంగా కేంద్ర బడ్జెట్‌లో నిధులను తగ్గించడం బిజేపీ అనాలోచిన పాలనకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రకటించిన నిరుద్యోగ భృతి, ఖాళీ స్థలం లేని అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్నవారికి రూ.3లక్షలు కాకుండా రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యుడు పానుగుల రమేష్, ఎన్నం కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపైన శేఖర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలతో ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే నివాసంలో భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు మాజీ చెన్నకేశవస్వామి అధ్యక్షులు నక్కల రాజిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలతోనే ప్రజలకు మరింత భరోసా కలిగిందని అందుకే మళ్ళీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీవైపే ముగ్గు చూపుతున్నారని కచ్చితంగా టిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపాల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ దారెడ్డి మల్లారెడ్డి, కౌన్సిలర్లు మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, సామల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పోరం అధ్యక్షులు మునుకుంట్ల బాలచందర్ గౌడ్, టౌనన అధ్యక్షుడు సీత వెంటేశం, సింగిల్ విండో డైరెక్టరన సిద్దగోని రాజ, టౌన్ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోషన్, గునిగంటి మల్లేష్ గౌడ్, మాజీ చెన్నవేశవ స్వామి చైర్మన్ గంటిల మల్లయ్య, గోదాస్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం


తుర్కపల్లి ప్రభాతవార్త:



కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురంలో బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి రోడ్లు నిర్మించలేదని, ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు. రాబోయే కాలంలో బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికులు వల్లే పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజుగౌడ్, జక్కుల వెంకటేశ్‌యాదవ్, రేకల రమేష్, బానోతు నరేందర్‌నాయక్, గోనె కృష్ణ, తుటి లచ్చయ్య, శత్రునాయక్, శ్రీనివాస్, కొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొందుగుల నర్సింహరెడ్డికి ఘన నివాళి

రాజాపేట ప్రభాతవార్త:



ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మదర్ డైరీ ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి ఏడవ వర్ధంతి కార్యక్రమం శనివారం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నారికేల సమర్పణ చేసి, నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సట్టు తిరమలేశ, జూలు కుంట్ల రాంగోపాల్‌రెడ్డి, మసిరెడ్డి సురేందర్‌రెడ్డి, వీరయ్య, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కుటుంబ సభ్యులు, బంధువులు, ఆప్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రఘునాధపురంలో అక్రమ చర్చి నిర్మాణంపై ఆందోళన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో అక్రమ చర్చి నిర్మాణంపై విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా దేవాలయ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కట్టెగొమ్ముల రవీందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై గ్రామస్తులు, పలువురు వార్డు సభ్యులు, పెద్దలు మాట్లాడుతూ.. గతంలో చర్చ నిర్మాణం విషయంపై ఆక్షేపణలు చేయగా గ్రామపంచాయతీకి చర్చి నిర్మాణం చేపట్టబోమని లిఖితపూర్వకంగా రాసిచ్చారని తెలిపారు. ఎంపీడీవో, ఎంపీఓ, కార్యదర్శి, సర్పంచ్‌లకు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అనుమతి లేని చర్చి నిర్మాణం నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.

# వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ కోతలు ఆపాలి

## ఆపాలినాణ్యమైన విద్యుత్ అందించాలి

కొండమల్లేపల్లి,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:

వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ కోతలు ఆపి ,నాణ్యమైన విద్యుత్ అందించాలని కొండమల్లేపల్లి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు.శనివారం స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తామనిచెప్పి 9గంటలుకూడా ఇవ్వడంలేదని ఆరోపించారు.విద్యుత్ కోతతో రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయని ,కరెంటు ఎప్పుడు వస్తుందో , ఎప్పుడు కట్ చేస్తారో తెలియక బోరు బావులవద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు.విద్యుత్ సరఫరా సమాచారం కింది స్థాయి అధికారులకు కూడా తెలియకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు కోతలను ఆపి రైతులకు సకాలంలో నాణ్యమైన విద్యుత్ అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో



ఎంపిటిసిలు రామావత్ జగన్‌నాయక్, రామావత్ రాణి రాజునాయక్, ఉపసర్పంచ్ మంగ్య నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు రమావత్ సేవనాయక్, చేపూరి కార్తిక్,నాగేంద్ర, ఎన్ఎస్‌యుఐస్టేట్ కోఆర్డినేటర్ ఎండి ఖదీర్, ఆదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్ కృష్ణయ్య

## .. వలస కూలీలకు భరోసా

తిప్పర్తి,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఇటుక బట్టీలలో ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చిన వలస కూలీలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. తిప్పర్తి శివారులోని నకిరేకల్ రోడ్డులో శనివారం ఇటుక బట్టీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చిన వలస కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వలస కూలీలకు ఇటుక బట్టీల పక్కన వారి నివాసం కొరకు గుడారాలు నిర్మించారు. అందులో ఎవరైనా బాల కార్మికులు ఉన్నారా అని పరిశీలించారు.తీవ్ర జ్వరంతో మహిళా వలసకూలీ స్థానిక ఆర్ఎంపి వద్ద గ్లూకోజ్ బాటిల్ ఎక్కించుకోవడం చూసిన తహసీల్దార్ వెంటనే హాస్పిటల్‌కు పంపించాలని ,సరైన వైద్యం అందించాలని ఇటుక బట్టీ యజమానిని ఆదేశించారు.కూలీలతో తహసీల్దార్ మాట్లాడుతూ పనులకు ఇటుక బట్టీల యజమాని సరిగా డబ్బులు ఇస్తున్నారా అడిగి తెలుసుకున్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే తనకు ఫోన్ చేయమని కూలీలకు



ఫోన్‌నెంబర్ ఇచ్చారు. ఎవరైనా తమ ఊర్లకు వెళ్లాలనుకుంటే వెంటనే మీకు వెహికిల్ ఏర్పాటుచేసి పంపిస్తామని భరోసా కల్పించారు. తనిఖీ సమయంలో ఇటుకబట్టీ యజమాని అందుబాటులో లేకపోవడంతో పర్మిషన్ పత్రాలు కార్యాలయానికి తీసుకురావాలని తెలిపారు.

# విద్యుత్ కోతలలపై సిపిఎం, రైతు సంఘాల ధర్నా

చిట్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట శనివారం సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ కోతల వలన వరి పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పగటిపూట ఆరు గంటలు, రాత్రి వేళల్లో ఆరు గంటలు కరెంట్ సరఫరా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక వరి పొలాలు ఎండి పశువులకు మేత వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని కరెంట్ కోతలు ఎత్తివేయకపోతే రాజకీయాలకతీతంగా రైతులను సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్త్తామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, రైతు



సంఘం నాయకులు కొలను దశరథరెడ్డి, లోడె విష్ణుమూర్తి, బెలిజ మల్లయ్య, పెద్దగోని మారయ్య, చిర్రబోయిన మల్లేష్, మెండె తిరుమలేష్, ఆగు లింగస్వామి, జంగిలి యాదయ్య, రూపని భిక్షం, హనుమయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ లైన్‌మెన్ లింగస్వామికి వినతిపత్రం అందజేశారు.

# వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

చిట్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వైఎస్ఆర్‌టిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి పోకల అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు ఎలక్షన్ సందర్భంగా ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. రాబోయేది రాజన్న రాజ్యం వైఎస్ షర్మిళ ముఖ్యమంత్రి కాబోతుందని, వైఎస్ఆర్‌టిపి ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులకు పూర్తి సమన్యాయం జరుగుతుందని తెలిపారు. అలాగే అన్ని కులాలు, మతాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి మండల పార్టీ అధ్యక్షుడు పల్లె రాజేందర్‌గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పోకల దామోదర్, నార్కెట్‌పల్లి మండల అధ్యక్షుడు బాసని



నర్సింహ, రామన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన వెంకటేశ్వరయాదవ్, నాయకులు పాపయ్య, పిల్లి నాగయ్య ఉన్నారు

# అడవిదేవులపల్లిలో సారథుల సంక్షేమ ఆటపాట

అడవిదేవులపల్లి,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై సాంస్కృతిక సారథి కళాకారులు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సారథి కళాకారులు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుబంధు,రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ వంటి పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు అందిస్తున్నారని ఆటపాటల ద్వారా గ్రామ ప్రజలకు వివరించారు. వారి ఆటపాటలను సెంటర్‌లోని వివిద గ్రామాలనుంచి వచ్చిన ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రతాప్ కొండల్,సంధ్యారాణి, వసంత, పుష్ప, ధనశేఖర్, శ్రీను,ఇరిగి శ్రీను,ఇందిర,ప్రియాంక, ప్రియదర్శిని,లతీఫ్,సైదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ రేసులో పిల్లి స్పీడ్

## ....ఎన్నికల పోరుకు కాన్వాయి రెడీ

తిప్పర్తి,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:



నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న పట్టణపార్టీ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ టికెట్ రేసులో ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు.ఇప్పటికే ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ద్వారా పలు రకాల సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ నియోజక వర్గ ప్రజలకు చేరువ అవుతున్నారు. ఆపదలో ఉన్నవారికి , చనిపోయిన కుటుంబాలకు, శుభకార్యాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజాధరణ దిశగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అనుచర వర్గంతో పాటు రానున్న ఎన్నికల్లో పోటీకి అవసరమైన వాహనాలను కూడా ఆయన ముందస్తుగా సిద్దం చేసుకుంటున్నారు. తాజాగా మరో కొత్త పార్చునర్ కారును కొనుగోలు చేసి తన కాన్వాయ్‌లో చేర్చుకోవడం విశేషం.పార్టీ టికెట్ సాధనకు ఎన్నికలోలన పోటీకి అవసరమైన అన్ని వనరులను సమీకరించుకుంటూ సిట్టింగ్ ఎమ్మెల్యేకంచర్ల భూపాల్‌రెడ్డికి , పార్టీలోని ఇతర ఆశావహులకు ధీటుగా ఎక్కడా తగ్గకుండా నియోజకవర్గంలో పిల్లి రామరాజు చేస్తున్న హడావుడి నియోజకవర్గవాసుల దృష్టిని ఆకర్షిస్తోంది.ఇకో వైపు పిల్లి చేస్తున్న హంగామా సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో పాటు ఇ క్కడి నుండి పార్టీ టికెట్ ఆశిస్తున్న ఇతర బిఆర్ఎస్ ఆశావహుల్లో సహజంగానే అసహనం రేకెత్తిస్తోంది.

# ఆర్ధిక సహాయం అందజేత

చిట్యాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని 1వ వార్డులో ఇటీవల మరణించిన కాలేరు చంద్రమ్మ దశదినకర్మ సందర్బంగా బిజెపి నాయకుడు, వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల నరేష్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు నోముల లింగస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి కొండలు, కార్యదర్శి అమరోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర నియామక మండలి బోర్డు ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షల్లో అర్హత సాధించిన 4790 మంది అభ్యర్థులకు ఈ నెల 15వ తేదీ నుండి దేహదారుఢ్య పరీక్ష నిర్వహించుటకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంను జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు సందర్శించి అభ్యర్థులకు కావాల్సిన వసతులపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేహదారుఢ్య పరీక్షలను పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు నిర్వహించే దేహదారుఢ్య పరీక్షను రేడియో వేవ్, సెన్సార్ పద్ధతుల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా గ్రౌండ్ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అభ్యర్థులు ఆత్మస్థైర్యంతో విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించే మైదానంలో



సాంకేతిక, ఇతర సౌకర్యాలకు గురించి సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నరసింహారెడ్డి, ట్రాఫిక్ సీఐ శ్రీను, ఆర్ఐలు హరిబాబు, శ్రీను, సంతోష్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, టెక్నికల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దపడిశాలలో ఉత్సవవిగ్రహంలా దర్శనమిస్తున్న హైమాస్ట్‌లైటు

### లక్షలు వెచ్చించినా.. నెరవేరని లక్ష్యం

### ఉత్సవవిగ్రహాల్లా దర్శనమిస్తున్న హైమాస్ట్‌లైట్లు

గుండాల ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):

లక్షలు వెచ్చించి నిర్మించిన హైమాస్ట్‌లైట్లు వెలిగిన దాఖలాలు అంతంతమాత్రమే. ఎంతో మహోన్నతలక్ష్యంతో మాజీఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి లక్షలరూపాయల వ్యయంతో మండలంలోని పెద్దపడిశాల, తుర్కలశాపురం, గుండాల, మాసాన్‌పల్లి, సీతారాంపురం, వెల్మజాల, వంగాల గ్రామాల్లో హైమాస్ట్‌లైట్లను ఏర్పాటుచేశారు. హైమాస్ట్‌లైట్లను ఏర్పాటుచేసి సంవత్సరాలు గడిచిపోతున్నా పెద్దపడిశాలలో మాత్రం అధికారుల అలసత్వంతో లైట్లు అమర్చిన దాఖలాలు లేకపోవడం గమనార్హం. అలాగే తుర్కలశాపురం గ్రామంలో నెలకొల్పిన హైమాస్ట్‌లైట్‌కు లోవోల్టేజీ సమస్య వెంటాడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఫలితంగా ఉత్సవవిగ్రహంలా ఊరి మొదట్లోనే దర్శనమిస్తున్నాయి. అనేకగ్రామాల్లో



నెలకొల్పిన హైమాస్ట్‌లైట్లు ఏనాడు సక్రమంగా వెలిగిన దాఖలాలులేవని స్థానికులు అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# ఎంపిపి నిధుల నుండి బోరు మంజూరు

మఠంపల్లి ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త

మండలంలోని పెదవీడు స్మశానవాటికలో ఎంపిపి నిధుల నుండి బోరు మంజూరు చేయించి శనివారం ఎంపిపి ముడావత్ పార్వతి బోరు వేయించారు. గ్రామ సర్పంచ్ కుతుబ్‌బీబీ, ఎంపిటిసి వెంకటరెడ్డి, ఎంపిపి పార్వతితో కలిసి కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి పార్వతి మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పనులకు నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే ప్రతి క్షణం కృషి చేస్తున్నారని, మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. స్మశానవాటికలో బోరు మంజూరుకు నిధు లు మంజూరు చేయడం పట్ల గ్రామస్థు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, బండారు వీరస్వామి,



సయ్యద్‌పీరు, సీతారాంరెడ్డి, నబీ, మహ్మద్, మట్టయ్య, నాగరాజు, దేవభిక్షంతదితరులు పాల్గొన్నారు.

# అనాధ చిన్నారులకు ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన తేజ తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన విషయాన్ని హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన సైంటిస్టు రమణ తెలుసుకుని వారికి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.5 వేల నగదు, రెండు జతల బట్టలను గుడిమల్కాపురంకు చెందిన మన్నె నర్సింహరెడ్డి చేతుల మీదుగా శనివారం అందజేశారు. సమాజంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారి ఉన్నత చదువులు చదువులకై కూలీ పనులకు వెళ్తున్న తేజకు ఇక ముందు కూడా తమ తోడ్పాటు అందిస్తామన్నారు.

# జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త



నేడు నకిరేకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వట్టిమర్తి గ్రామ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం సారధ్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను నిరుదో ్యగ యువతీ యువకుల కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జాబ్‌మేళాలో ఏడవ తరగతి నుండి ఇంటర్, డిగ్రీ, పిజి, ఇంజనీరింగ్ చదువుకున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

తిరుమలగిరి ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని వెలిశాల సమీపంలో కారు, స్కూటర్ ఢీ కొని ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. దుప్పెల్లిరాజారావు (35) మామిడాల నుండి తిరుమలగిరికి వస్తుండగా కారు ఢీ కొని తీ వ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. 108 ద్వారా సూర్యపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# అమరజీవి కామ్రేడ్ తాండ్రకుమార్ ప్రధమ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలగిరి ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త



పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ తాండ్రకుమార్ ప్రథమ వర్ధంతి విగ్రహఆవిష్కరణ సభను జయ ప్రదం చేయాలని ఎంసిపిఐయు కేంద్ర కమిటి సభ్యులు వరికొప్పుల వెంకన్న పిలుపునిచ్చా రు. ఈనెల 14నుండి 20 వరకు జరుగుతున్న ఎంసిపిఐయు పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణరాష్ట్ర కార్యదర్శి గా బాధ్యతలు నిర్వర్తిస్తూ మరణించిన అమరజీవి కామ్రేడ్ తాం డ్రకుమార్ ప్రథమ వర్ధంతి పోస్టర్లను తిరుమలగిరి మండలకేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాండ్రకుమార్ ప్రథమ వర్ ్ధంతి కా ర్య క్రమంలో భాగంగా స్థూ పం ఆవిష్కరణ, అంబానగర్ వరకు ప్రదర్శన ఉంటుందని ఈ వర్ధంతి సభను జయప్రదం చేయాల ని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి కొత్త_గట్టు మల్లయ్య, పత్తేపురం యాదగిరి, నలుగూరి రమేష్, పైడిమర్రి రాజు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమంత సేవ

అర్వపల్లి, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త:



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం హనుమంత సేవా ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి చందనార్చన నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను హనుమంత వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబు, అయ్యంగార్, యోగానంద దీక్షితులు,, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి కార్యదర్శిగా లింగయ్యగౌడ్



నూతనకల్, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త:

గౌడ జన హక్కుల పోరాట సమితీ మండల ప్రధాన కార్యదర్శిగా బత్తిని లింగయ్యగౌడ్ ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్‌లు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు. వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పులుసు లింగమల్లయ్య, నాయకులు, వెంకన్న, అనంతుల వెంకన్న, సాయిలు,లింగయ్య, వెంకన్న, బిక్కి ప్రవీణ్ పాల్గొన్నారు.

# కీలుకాని సోమయ్య ఆశయసాధన కోసం కృషి చేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

*మోతె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

సీపీఎం సీనియర్ నాయకులు కీలుకాని సోమయ్య ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో లాల్‌తండా గ్రామ పంచాయితీ పరిధిలోని కీలుకాని నగర్‌లో సీపీఎం సీనియర్ నాయకులు కీలుకాని సోమయ్య 10 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో సిరికొండ గ్రామం ప్రముఖ పాత్ర పోషించిందని అన్నారు. సోమయ్య సిరికొండ గ్రామంలో సీపీఎం పార్టీ బలోపేతం కోసం సోమయ్య నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. అంతకుముందు ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోమయ్య జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సబ్యులు మట్టిపల్లి సైదులు, కీలుకాని సోమయ్య కుమారులు సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎం. గోపాల్‌రెడ్డి, సీపీఎం



మండల కమిటీ సభ్యులు కంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, నాగం మల్లయ్య, గుంటగాని ఏసు, బూడిద లింగయ్య, రేపాల వెంకన్న, బి. వెంకటేశ్వర్లు, లాల్ తండా మాజీ సర్పంచ్ గౌనిరమణ గోపాల్, లాల్ తండా ఎంపీటీసీ బాస్కర్, బిక్క తండా సర్పంచ్ బానోతు ఝాన్సీ బాబు నాయక్, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అద్యక్షులు దేవుల నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కీలుకాని వెంకన్న, సోమయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న దుప్పట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేరెంట్స్ కమిటీ అద్యక్షులు ఒగ్గు సోమన్న పాఠశాల ప్రిన్సిపల్ శమంకమని అన్నారు. శనివారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 5,6,7వ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసు, స్పూన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, పేరెంట్ కమిటీ సభ్యులు రమ్య, మచ్చ బిక్షం, మేడి రవి, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ 2కే రన్

*దేవరకొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ కార్యక్రమాలు దేవరకొండ డివిజన్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చిరస్థాయిగా గుర్తిండి పోయే విధంగా కొనసాగుతున్నాయని హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, డిగ్రీ ట్రైబల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల అన్నారు. శనివారం హెల్పింగ్ హాండ్స్ అసోసియేష్ ఆద్వర్యంలో వాక్ ఫర్ చిల్డ్రన్ 2కె వాక్ నీ దేవరకొండ పురపాలక కమిషనర్ వెంకటయ్య, నీల రవికుమార్ ప్రారంభించగా పట్టణంలో తాటికోల్ ఎక్స్ రోడ్ నుండి మీనాక్షి సెంటర్, కోర్టు, గాంధీనగర్ మీదుగా అసోసియేషన్ సభ్యులు పురప్రముఖులు, మేధావులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవ వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాల విద్యార్థినీలు మహిళలు 2కె రన్‌లో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులచే పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ డబ్బులు ఉన్న వారు కోటీశ్వరులు కాదని సాయం చేసే ప్రతి ఒక్కరు కోటీశ్వరులు అన్నారు. ఇటీవల ఓ చిన్నారి ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరితే తమ ద్వారా 7 లక్షల రూపాయలు చిన్నారికి అందించామన్నారు. ప్రస్తుతం చిన్నారి కోల్కొని ఇంటి దగ్గర ఉందని తెలిపారు. ఏ ఒక్కరు సైతం అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో అప్పుడే కళ్లు



తెరిచిన చిన్నారులు మరణ శాసనాన్ని రాసుకునే పరిస్థితికి స్వస్తి చెప్పాలనే ముఖ్య ఉద్దేశంతో జరిపిన 2కె రక్ ద్వారా మరింత శక్తివంతంగా చిన్నారుల ఆరోగ్య సమస్యల పరిష్కారినికి తమ సంస్థ ద్వారా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ లాలునాయక్, కేశ నరేష్, హనుమంతు, సాయిచంద్రగౌడ్, ఏలే రిషి, కేశ నవీన్, ప్రణీత్, చెరుకుపల్లి జయలక్ష్మి, చిదెళ్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రులందరు కలిసి...

## బాసటగా నిలిచి



*చిట్యాలరూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

శోకసంద్రంలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆపన్న హస్తం అందించి స్నేహబంధం అంటే ఏమిటో తెలియజెప్పారు వీరు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన దుకాణాల రాంబాబు ఇటీవల మృతి చెందారు. ఆ గ్రామంలోని మృతుని నివాసంలో శనివారం కుటుంబ సబ్యులు దశదినకర్మ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2020/21 విద్యాసంవత్సరంలో అతనితో కలిసి చదువుకున్న పదవ తరగతి పూర్వ మిత్రులందరూ హాజరై చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మిత్రులందరూ కలిసి సేకరించిన రూ.82,500 నగదును తపాలా శాఖలో పిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ పత్రాన్ని రాంబాబు కుటంబ సభ్యులకు మిత్రబృందం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చేకూరి మల్లేష్, పోషబోయిన యాదయ్య, జంజు రాజు, తెల్పూరి నాగేష్, గ్రామ పెద్దలు, ఆరూరి స్వామి, సప్పిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రమయోగి మాన్ - ధన్ యోజన.... కార్మికులకు భరోసా

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు వృద్ధాప్యంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి కేంద్ర ప్రభుత్వం భరోసా కల్పించేందుకు ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ - ధన్ యోజన పెన్షన్ పథకం ప్రవేశపెట్టింది. అసంఘటిత కార్మికులకు ప్రతి నెలా రూ. 3 వేల ఫించన్‌తో సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం తీసుకొచ్చింది. కార్మికులు డబ్బులు పొదుపు చేసుకోకపోవడంతో వృద్ధాప్యంలో జీవనాధారం కోల్పోతున్నారనే మాట వాస్తవం. 60 ఏళ్ల నిండిన వారందరికీ స్థిరమైన ఆదాయం అందించేందుకు స్వచ్ఛంధ కంట్రిబ్యూషన్ పథకాన్ని తీసుకొచ్చింది. నెలవారీ కంట్రిబ్యూషన్ రూ. 55 నుండి రూ. 200 వరకు ఉంటుంది. కార్మికులు చెల్లించుకునే సొమ్ముకు సమానమైన డబ్బులను కేంద్రం అందిస్తుంది. ఫించన్ చెల్లింపునకు ఎల్ఐసి భాధ్యత వహిస్తుంది.

**పీఎం - ఎస్‌వైఎం పథకం ప్రయోజనాలు:**

ఒకసారి ప్రీమియం చెల్లించడం మొదలుపెడితే 40 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు చెల్లించాలి. తరువాత లబ్దిదారులు 60 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఆగాలి. 60 ఏళ్ల నుండి కనీస నెలవారీ పెన్షన్ రూ. 3 వేలు పొందుతారు. ఫించన్ పొందుతున్న వ్యక్తి మరణిస్తే నామినీకి రూ. 1500 చొప్పున చెల్లిస్తారు. భార్యాభర్తలిద్దరూ ఈ పథకంలో చేరితే వారు ఉమ్మడిగా రూ. 6 వేల నెలవారీ ఫించన్ పొందవచ్చు.

**ఈ పథకానికి అర్హులు/అనర్హులు:**

అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు అర్హులు. భవన నిర్మాణ కూలీలు, హమాలీలు, వీధి వ్యాపారులు, ఇటుక బట్టీల్లో పనిచేసే కూలీలు, చెత్త ఏరుకునే వారు, ఇళ్లల్లో పనిచేసేవారు, బట్టలు ఉతికేవారు, రిక్షా తొక్కేవారు, భూమి లేని నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు తదితరులు అర్హులు. 18-40 ఏళ్ల వయస్సు కలిగి, నెలవారీ ఆదాయం రూ. 15 వేల లోపు ఉన్న వారు అసంఘటిత కారి ్మకులు ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ పథకానికి అర్హులు. ఈపీఎఫ్‌వో, ఎన్‌పీఎస్, ఈఎస్ఐసీ లబ్దిదారులు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే వారు కూడా ఈ పథకానికి అనర్హులు.

**ధరఖాస్తు చేసుకోండి ఇలా...**

ఆధార్ కార్డు, సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్/ జన్‌ధన్ అకౌంట్ పత్రాలు, ఫోన్ నెంబర్‌ను తీసుకుని మీ దగ్గర్ ్లని కామన్ సర్వీస్ సెంటర్‌లో నమోదు చేసుకోవచ్చు. లేదా వెబ్‌పోర్టల్‌లో లింక్ ఓపెన్ చేసి అందులో ఎన్‌రోల్‌మెంట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. స్క్రీన్‌పై సెల్ఫ్ ఎన్‌రోల్‌మెంట్ ఆప్షన్ కనిపిస్తుంది. మొబైల్ నెంబర్, ఓటీపీ ఎంటర్ చేసి సంబంధిత వివరాలను నమోదు చేయాలి. ప్రక్రియ పూర్తయ్యాక మీ సెల్‌ఫోన్‌కు కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది.

# బేగంపేటలో వ్యక్తిపై దాడి

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బేగంపేట గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన చింతగారి నర్సింహులును సురేష్ అనే దాడి చేసి గాయం చేసిన సంఘటన శనివారం నెలకొంది. తనను అకారణంగా సురేష్ దూషిస్తున్నాడని చింతగారి నర్సింలు సర్పంచ్ పంబ కరుణాకర్‌కు తెలుపగా గ్రామ పెద్దల ముందు సమస్య పరిష్కారం కోసం గ్రామపంచాయతీకి రావాలని సురేష్‌ను సర్పంచ్ కోరగా అక్కడికి వచ్చిన సురేష్ వెంటనే నరసింహులుపై దాడి చేసి గాయపరిచినట్లు నరసింహులు భార్య స్వప్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి గాయపడిన నరసింహులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్‌ను సన్మానించిన పుల్లంగారి సిద్దయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*



సేవ నిర్వహణలో రాజాపేట ప్రభుత్వ వైద్యశాలను జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకుచ్చి నిరంతర కృషి చేసిన రాజాపేట పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ భరత్‌కుమార్‌ను శనివారం తొలి, మలి దశ ఉద్యమకారుడు, సీనియర్ సిటిజన్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లంగారి సిద్దయ్య, మేడిశెట్టి సురేందర్‌లు చేనేత శాలువాతో సన్మానించి అభినందించారు.

# బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా తిరుపురం రాంచందర్

**బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులుగా తిరుపురం రాంచందర్ నియామకం**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

హైదరాబాద్‌లో బిసి ముఖ్య నాయకుల సమావేశం ఆర్.కృష్ణయ్య ఎంపి ఆధ్వర్యంలో జరిగింది.ఇట్టి సమావేశంలో జగిత్యాల జిల్లా జగిత్యాల పట్టణానికి చెందిన మున్నూరుకాపు కులస్తుడు తిరుపురం రాంచందర్ బిసి సామాజిక కార్యక్రమంలో భాగస్వాములైనందుకు,వివిధ బిసి ఉద్యమాలలో పాల్గొన్నందుకు గాను,బిసిలను చైతన్య పరచి నందుకు, మున్నూరుకాపు సంఘం లో క్రియాశీలకంగా వ్యవ హరించి నందుకు, కుల సంఘా లను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించి నందుకు,విద్యార్థుల సమస్య లపై గళమెత్తి పోరా డినందుకు గాను తిరుపురం రాంచందర్‌ను జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా నియోజకవర్గ అధ్య క్షులుగా నియమించడ మైనది. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, సూచన మేరకు తిరుపురం రాంచందర్‌ను రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ వీరిని నియమించడం జరిగింది.వీరి నియామకం తేది.2023 ఫిబ్రవరి 11 నుండి అమలులోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ తెలియజేశారు.



# జమ్మికుంట " బాద్ షా " తక్కళ్ళపల్లి

**-- అభివృద్ధిలో రాజీపడని వ్యక్తిత్వం ఆయన సొంతం**
**-- అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న జమ్మికుంట మున్సిపాలిటీ**
**-- పాలకవర్గం సమిష్టి కృషితోనే అభివృద్ధి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణ అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు నిరూపించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా పగ్గాలు చేపట్టి మూడు సంవత్సరాల కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు పట్టణంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడమే కాకుండా అధిష్టానంతో ఎప్పటికప్పుడు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇక్కడి ప్రాంత ప్రజా సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.




అభివృద్ధి విషయంలో ఆయన ఇతర పార్టీ నాయకులను సైతం కలుపుకపోయే విధానం గత జమ్మికుంటకు ఇప్పటి జమ్మికుంటకు చాలా వ్యత్యాసం ఉందని, గతం కంటే భిన్నంగా జమ్మికుంటను అభివృద్ధి చేసిన వ్యత్యాసం ఉందని గతం కంటే భిన్నంగా జమ్మికుంటను అభివృద్ధి చేసిన ఘనత మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు కే దక్కుతుందని జమ్మికుంట పట్టణ ప్రజలు చర్చించు కుంటున్నారు. కేవలం రాజకీయ కోణంలోనే కాకుండా మానవతా విలువలు కలిగిన వ్యక్తిగా ఎనలేని గుర్తింపు తెచ్చుకున్నారు. ఆపద అని తెలిస్తే చాలు అక్కడ తన మానవతా హృదయంతో బాధి తులను తనవంతుగా ఆదుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. సాధారణ వ్యవసాయ కుటుం బంలో పుట్టి పెరిగిన ఆయన అంచలంచలుగా ఎదిగి నేడు రాజకీయాల్లో చాలా మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. జమ్మికుంట మున్సి పల్ చైర్మన్‌గా జమ్మికుంట అభివృద్ధి కోసం నిత్యం పార్టీ పెద్దలను కలుస్తూ వారి సహాయాన్ని ఎప్పటి కప్పుడు కోరుతూ జమ్మికుంట మున్సిపాలిటి ని అభివృద్ధి పథంలో



నడిపిస్తూ ఇతర మున్సి పాలిటీలకు ఆదర్శంగా నిలిచారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధి కోసం వందలాది కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టారు. ఆయనకు అండగా పాలకవర్గం అధికారుల సమిష్టి కృషితోనే జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. జమ్మికుంటలో నిత్యం పందుల బెడద విపరీతంగా ఉండేది, పందుల తరలింపు విషయంలో స్థానికంగా ఉండే వారితో మాట్లాడి వారికి ప్రభుత్వం తరపున అన్ని సహకారాలు అందించి జమ్మికుంట పట్టణాన్ని శాశ్వతంగా పందుల బెడద నుండి విముక్తి కల్పించారు. నిత్యం జమ్మికుంట వాసులకు అందుబాటులో ఉంటూ వారికి ఎప్పటికప్పుడు మున్సిపల్ చైర్మన్‌గా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## "ప్రజాగోస- బిజేపీ భరోసా"ను విజయవంతం చేయాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అవి నీతి, నిరంకుశ, నియం తృత్వ విధానాలను నిరసి స్తూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ చేపట్టిన "ప్రజా గోస- బీజేపీ భరోసా" కార్నర్ సమా వేశాన్ని విజయ వంతం చేయాలని కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని ఝాన్సీ రోడ్ శక్తి కేంద్ర ప్రధాన కూడలిలో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొనున్నారని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కోరుట్ల నియోజక వర్గ నాయకులు సురభి నవీన్, జెఎన్.వెంకట్, కౌన్సిలర్లు మెలు మూరి అలేఖ్య రాజమురళి, పెండెం గణేష్, మాడవేని నరేష్, దాసరి సునీత రాజ శేఖర్, పోతుగంటి శ్రీనివాస్, ఇందూరి తిరుమలవాసు, పీసరి నర్స య్య, బొడ్ల రమేష్, నవీన్, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు**

పట్టణంలోని మాదాపూర్ రోడ్ క్రాసింగ్ వద్ద పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై రైతుల నిరసన

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం వీణవంక, చల్లూరు, గొల్లపల్లి, ఇప్పలపల్లి గ్రామాల మానేరు పరివాహక ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని రైతు సంఘం నాయకులు ధర్నా చేశారు. మానేరు వాగుని నమ్ముకుని పంటలు పండించుకుంటున్న రైతులకు ఇసుక బకాసురులు అనుమతులు ఉన్నయంటూ ఇసుకను తీసుకెళ్ళేందుకు కాంట్రాక్టర్లు రావడంతో అగ్రహించిన రైతులు తమ మానేరు వాగులో నుండి ఇసుకను తరలించే ప్రసక్తి లేదంటూ ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో వెంకట రెడ్డి, కోమల్ రెడ్డి, సమ్మిరెడ్డి తదితర రైతులు ప్రభుత్వం వెంటనే దీనికి స్పందించాలని వీణవంక మండలం తహాశీల్దార్ కూడా అతి త్వరగా ఈ క్వారీని చూసి తగిన చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ బ్రెడ్ రూం డ్రాలో పేరు రానివారికి స్థలం కేటాయించాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*




పట్టణంలోని అన్ని వార్డు లలో డబుల్ బ్రెడ్ రూం డ్రాలో పేరు రానివారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి 5లక్షలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ అన్నారు.శనివారం నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల అర్హులైన ఉండి డ్రాలో ద్వారా ఎంపిక కాని వారికి స్థలం కేటాయించాలని ఈనెల 13న ఎమ్మార్వో కార్యాలయంలో ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాల పూర్తవుతున్న నిరుపేదలకు డబుల్ బ్రెడ్‌రూలు ఇవ్వలేదని అన్నారు.ఎన్నికల సమయంలో వాగ్ధనాలు తప్ప అమలు చేయడం లేదని ఆరోపించారు.ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి 5లక్షలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కోడం రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి విప్‌గా నియమాకం కావడం పట్ల సంబరాలు

*హుజూరాబాద్, ప్రభాతవార్త :*



ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమాకం కావడం పట్ల బిఆర్ఎస్ నాయకులు శనివారం సంబరాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపణ అయ్యిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు పార్టీ పటిష్టతకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కెసిరెడ్డి లావణ్య, మారెపల్లి సుశీల, తోట రాజేంద్రప్రసాద్, అపరాజ ముత్యంరాజు, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, పొరెడ్డి శంతన్‌రెడ్డి, సందమల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ 55వ వర్ధంతి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖని శివాజీనగర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 55వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాతీయ వాదం, అంత్యోదయ స్ఫూర్తితో నాటి జన సంగే నేటి భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని, ఆనాడు వారి ఆశయాలను పునికి పుచ్చుకొని పుట్టిన విధంగా ఒక వాజ్‌పేయి, ఒక అద్వాని, నేటి ప్రధాని నరేంద్రమోడీ వారు చూపిన మార్గంలో దేశంలో సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, మిట్టపల్లి సతీష్, కర్రావుల డేవిడ్, మంచికట్ల బిక్షపతి, గుర్రాల సందీప్ కుమార్, అహంకారి భరత్, చిలుక భారతి, చుక్కల రాములు, లంక వినోద్, ఈదునూరి శ్రీకాంత్, మందపల్లి ప్రశాంత్, బుంగ మహేష్‌తదితరులున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా రైతు వ్యతిరేక బడ్జెట్‌కు నిరసన

**-- బడుగు, బలహీన వర్గాల సమస్యలను వెంటనే పరిష్కారించాలి**

**-- సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జోన్ కమిటి ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రజా రైతు వ్యతిరేక బడ్జెట్ పై నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, కామ్రేడ్ కొప్పుల శంకర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ ప్రజా సమస్యలను గాలికోదిలి ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని, కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి పేద బడుగు, బలహీన వర్గాలకు కేటాయింపుల్లో నిరాశ ఎదురైందన్నారు. సిపిఐ సంస్థకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని 1956 కంపెనీల చట్టప్రకారం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పత్తికి మద్ధతు ధరల కోసం 1970 లో సిపిఐ సంస్థను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తూ వస్తున్నారు. గత సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో 9300 కోట్లు కేటాయించగా, 2023 బడ్జెట్‌లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించడం బిజెపి అనాలోచిత పాలనకు నిదర్శనమన్నారు. పత్తి రైతులు, సంస్థ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఇప్పటికైనా బడ్జెట్‌లో సిపిఐ సంస్థకు 20వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత కోసం వలసలు ఆపడం కోసం ఆనాడు యూపిఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకాన్ని తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో పథకానికి నిధులు కోత విధిస్తూ వస్తుందన్నారు. గత సంవత్సరం 60వేల కోట్లు కోత విధిసేనత ఈ సంవత్సరం 30వేల కోట్లు కోత విధించి పథకం ప్రకారం ఉపాధీ హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందన్నారు. మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు, దాసరి మొగిళి, ఓదెలు, చల్ల కుమార్, రాజకుమారి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన దుండె రాయమల్లు దశ దిన కర్మ శనివారం నిర్వహించగా, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఆమె వెంట కందుల పోశం, దుండె రాజేందర్, గొర్ల మధూకర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పోతారం గ్రామ కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామ కాంగ్రెస్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాన శివ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా నర్ర మల్లయ్య, ఉపాధ్యక్షులుగా చింతల అనిల్, బత్తు మల్లేష , ప్రధాన కార్యదర్శిగా చెలుకల కిషన్, కార్యదర్శిగా అడిచర్ల రాజయ్య, కోశాధికారిగా నాంసాని రమేష్, యూత్ కమిటీ అధ్యక్షులుగా నెత్తెట్ల కిరణ్, ఉపాధ్యక్షులుగా నర్ర రవి కుమార్, తమ్మిశెట్టి సనత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నెత్తెట్ల సుధాకర్, కార్యదర్శిగా సాదుల సదయ్య, కోశాధికారిగా బండ రమేష్‌లను ఎన్నుకున్నారు. కిసాన్ సెల్ అధ్యక్షులుగా బత్తుల రాజయ్య, ఉపాధ్యక్షులుగా కట్ల రాఘవులు, ప్రధాన కార్యదర్శిగా చెల్కల నరేందర్, కోశాధికారిగా నర్ర రాజేష్, బిసి సెల్ అధ్యక్షులుగా గాడిచర్ల శంకర్, ఉపాధ్యక్షులుగా నెత్తెట్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కట్ల కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండ సమ్మయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నెత్తట్ల ప్రవీణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమండలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, మండల నాయకులు చెల్కల జితేందర్, నెత్తెట్ల శ్రవణ కుమార్, నెత్తెట్ల రమేష్, సిరారపు నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ఓదెలు, చెలుకల కాంతయ్య, నెత్తెట్ల కొమురయ్య తదితరులున్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి కూతురు అలేఖ్య హేమంత్‌ల వివాహం నేడు జరుగనుంది. ఈ మేరకు వివాహం ముందు రోజు శనివారం జరిగిన సంప్రదాయ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొని అలేఖ్యను ఆశీర్వదించారు. ఆమె వెంట సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తదితరులున్నారు.

## ప్రేమగీతాల వీడియో సాంగ్స్ షూటింగ్ ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారులు, కవి, గాయకులు, విశ్వ విద్యాలయం పరిశోధన విద్యార్థి మంథని రమేష్ రచన, దర్శకత్వంలో వెన్నెల ఎస్ఎల్వి యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెండు ప్రేమ గీతాలు షూటింగ్‌ను శనివారం ప్రారంభించారు. మంథని నియోజక వర్గంలోని పలు సుందరమైన పరిసర ప్రాంతాలలో షూటింగ్ నిర్వహిస్తున్నట్లు రమేష్ తెలిపారు. కుల కట్టుబాట్లు, మత ఆచారాలు, మూఢ నమ్మకాలతో ఎంతో మంది ప్రేమికులు ఆహుతి అవుతున్నారని, పరువు హత్యలకు గురవుతున్నారని, నేటి యువతరం ప్రేమలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారు... ప్రేమ విఫలం కావడంతో ఎలా ఉంటున్నారు... ఏమైపోతున్నారనే అంశంతో ఈ పాటలను షూటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి షూటింగ్ ప్రారంభించారు. కాగా ఈ వీడియో సాంగ్స్ చిత్రీకరణలో కెమరా మెన్‌గా శాంతి రాజ్, ప్రొడ్యూసర్, సింగర్ టేకు సంతోష్, ఫిమేల్ సింగ్ గడ్డం నాగమణి, నటీనటులు వరుణ్ నాని, లయ మౌని, అసిస్టెంట్ శృతిప్ శెట్టి, డ్రోన్ శ్రీను, స్టూడియో కిట్టు వ్యవహరిస్తున్నారు.

## లోక్ అదాలత్‌తో కేసులు పరిష్కారం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని మెజిస్ట్రేట్ కోర్టులో లోక్ ఆదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారమవుతాయని కోర్టు మెజిస్ట్రేట్ వినిల్ కుమార్ శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ లోక్ ఆదాలత్ ద్వారా చాలా ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కారం చేసుకోవచ్చని లోక్ ఆదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో శనివారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు

**-- ప్రత్యేక పూజలు చేసిన ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య దంపతులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని మారుతీ నగర్‌లో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వేద పండి తులు, అర్చనలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య శారద దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు సవర్పించారు. భక్తులు స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 440 మందికి లోక్‌అదాలత్‌లో జరిమానా


పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 440 మంది పట్టుబడ్డారు. వీరిని శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో హాజరు పరచగా, జడ్జి టిఎస్‌పి భార్గవి జరిమానా విధించారు. ముందుగా వీరికి రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ కె.ప్రవీణ్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. అనంతరం లోక్ అదాలత్‌లో వీరిని హాజరు పరచగా, 440 మందికి 4,56,000 రూపాయల జరిమానాను జడ్జి టిఎస్‌పి భార్గవి విధించారు. మరోసారి మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

వీణవంక, ప్రభాత వార్త:



నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గుండెడు గ్రామంలో పోతరవేన కుమార్ – వనిత కుమారుడు హరీష్ – సౌమ్య వివాహానికి కొమ్మిడి రాకేష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం సతీష్ కుమార్, శ్రీధర్, సురేష్, అశోక్, తిరుపతి, కొమురయ్య, ఒదెలు, రంజీత్, నాగరాజ్, రాజు లు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన దుగోడ మిషన్ టేకు ఫర్నిచర్

**-- రూ. 3 లక్షల వరకు ఆర్థిక సహాయం**

**-- ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుని వేడుకోలు**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి ఊరంతా ఆదమరిచి నిద్రిస్తున్న సమయంలో నారోజు రాజేష్ కి చెందిన రేకుల షెడ్డులో మంటలు చెలరేగి దువోడ మిషన్ టేకు ఫర్నిచర్ అగ్నికి ఆహుతి అయింది. బాధితులు ఇరుగుపొరుగు వారు తెలిపిన వివరాల ప్రకారం మడిపల్లి గ్రామానికి నారోజు రాజేష్ వడ్రంగి కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుల వృత్తిలో భాగంగాశుక్రవారం రాత్రి 9 గంటల వరకు వడ్రంగి పనిలో భాగంగా టేకు దర్వాజాలు, టేకు కిటికిలు, టేకు తలుపులు, టేకు మంచం, టేకు బల్ల తయారు చేసి తన రేకుల షెడ్డులో భద్రపరిచారు. శుక్రవారం రాత్రి 9 గంటల వరకు ఫర్నిచర్ తయారు చేసి పనులు ముగించుకుని నిద్రపోయారు. అర్ధరాత్రి రెండు మూడు గంటల ప్రాంతంలో మంటలు అంటుకుని తయారు చేసి టేకు ఫర్నిచర్ మొత్తం దగ్ధమైంది. ఇంటి పక్క వారు గమనించి రాజేష్‌కు సమాచారం ఇవ్వగా చుట్టుపక్కల వారు అందరూ కలిసి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఫర్నిచర్ మొత్తం దగ్ధమైంది. సుమారుగా రూ. 3 లక్షల వరకు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు. గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, మాజీ ఎంపిపి నేరెళ్ళ రాజమౌళి గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల్ని ఓదార్చారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటలన స్థలాన్ని సందర్శించి పంచనామ నిర్వహించారు. ఈ సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందా.... ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా....అనే సందిగ్ధం నెలకొంది. బాధితుడు జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన నేతలు

రామడుగు, ప్రభాత వార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవస్థాన డెవలప్‌మెంట్ కోసం సిఎం కేసీఆర్ 100 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన సందర్భంగా శనివారం మార్కెట్ కమిటి చైర్మన్ మామిడి తిరుపతి ఆధ్వర్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ను బిఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట తడగొండ అజయ్, కరబుజ తిరుపతి గౌడ్‌పాల్గొన్నారు.

## కన్న పిల్లల ప్రతి బాధలో, గెలుపులో, తోడుగా ఉండే వారే తల్లిదండ్రులు

పాలకుర్తి, ప్రభాతవార్త.

తమ కలల స్వప్నంగా భావించే తమ పిల్లల ప్రతి బాధలో... గెలుపులో... తల్లిదండ్రులు తోడుగా ఉంటారని మండలంలోని యూనివర్సల్ పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ అన్నారు. శనివారం తమ పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్‌ను ఆకాంక్షించే వారని, బిడ్డల ఆనందమే తమ ఆనందంగా భావిస్తారని అన్నారు. వారి అప్యాయత, అనురాగం వెలకట్టలేనివని చెప్పారు. ఈ లోకంలో మంచి వాళ్లు... చెడ్డ వాళ్లు ఉంటారేమో గానీ, ఎంత వెతికినా ప్రేమ లేని అమ్మ, బాధ్యత లేని నాన్న ఉండదని ఆయన పేర్కొన్నారు. యూనివర్సల్



పాఠశాలలో ప్రతీ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ పాఠశాల ముగింపు అంకానికి చేరుకున్న దశలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలకు వచ్చిన తమ తల్లిదండ్రులను పాదాభివందనం చేసి శాలువాలతో సత్కరించారు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రుల గొప్పతనంపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహించడంతోపాటు తల్లిదండ్రుల గొప్పతనాన్ని వివరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం కూడా జరిగింది. ప్రతీ ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 100%

## యువ నేతకు దక్కిన అద్భుతమైన అవకాశం

**-- ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**-- జోరుగా బిఆర్ఎస్ నాయకుల సంబరాలు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గుండెచప్పుడు యువనేత ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సిఎం కేసీఆర్ మరోక అద్భుతమైన అవకాశం అందించారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ గా నియమించింది. యువ నేతకు అద్భుతమైన అవకాశం దక్కడంతో నియోజకవర్గంలో అతని అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ విప్ గా నాకు బాధ్యతలు అప్పగించిన సిఎం, మంత్రి కేటీఆర్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కేసీఆర్ నా మీద నమ్మకంతో నాకు ఏ బాధ్యతను అప్పగించిన సమర్థ వంతంగా నిర్వహిస్తానని నా విజయానికి వెన్నుదన్నుగా ఉండి కష్టసుఖాల్లో పాలు పంచుకునే హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలకు, కార్యకర్తలకు, శ్రేయాభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ప్రభుత్వ విప్‌గా అవకాశం కల్పించిన సిఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.



**– మిన్నంటిన బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు...**

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ విప్ గా ప్రకటించిన సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ధన్యవాదములు తెలిపి గాంధీ చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బషీర్ కుటుంబానికి పలువురు ప్రముఖులు పరామర్శ

వెల్గటూర్,ప్రభాతవార్త :



భాజపా రాష్ట్ర నాయకులు,వెల్గటూర్ మాజీ ఎంపిపి,ఎండపల్లి ఎంపిటిసి ఎండి బషీర్ కుటుంబాన్ని పలువురు ప్రముఖులు శనివారం పరామర్శించారు.బషీర్ తండ్రి నాసర్ మహమ్మద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,డిసిసి చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,భాజపా రాష్ట్ర నాయకులు గుజ్జుల రామకృష్ణారెడ్డి,కన్నం అంజయ్య,కొమ్ము రాంబాబు,బిఆర్ఎస్ నాయకులు చుక్క శంకర్‌రావు,పడిదాం మోగిలి పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబారిపేట ఎంపిటిసి జాడి సుజాత రాజేశం, బొల్లం లచ్చయ్య,బక్కయ్య,మంతెన చంద్రయ్య,బైరాని రవీందర్,అమ్ముల నరేష్,బల్లింగ్,సంకోజి శ్రీనివాస్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి వెంకటేశ్వర ఆలయంలో మహాకుంభాభిషేకం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ మండలంలోని చిట్యాలలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ సహిత శివపంచాయతన శ్రీశ్రీశ్రీ భూదేవి సమేత శ్రీసంతాన వర గోవిందస్వామి దేవాలయంలో మహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈ నెల 12వ తేది నుంచి 16వ తేది వరకు వివిధ రకాల పూజా కార్యక్రమాలు శ్రీసుదర్శన ఆశ్రమ స్వామిచే నిర్వహిస్తామని తెలిపారు. 15వ తేదిన అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులకు సూచించారు.

## తాటి చెట్టు పైనుండి జారిపడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కక్కెర్ల రాజారాం అనే గౌడ యువకుడు శనివారం రోజున ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి కిందకు జారి పడిన ఘటనలో తీవ్ర గాయాలైనట్లు, వెంటనే 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రాణాప్రాయం తప్పిందని, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నదని తెలిసింది.

## శివాలయ విగ్రహ ప్రతిష్ఠాపనకు మంత్రి అల్లోలకు ఆహ్వానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని బేస్తవార్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన శివాలయం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హాజరుకావాలని వార్డు కౌన్సిలర్ ఎడిపెల్లి నరేందర్, ఆలయ కమిటి సభ్యులు శనివారం కలిసి ఆహ్వానించారు. హైదరాబాద్ అరణ్య భవన్‌లో శివాలయం ఆహ్వాన పత్రికలను మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేకుల అశోక్, వీర అర్జున్,తోట రమేష్, ఆకుల నర్సయ్య, గుజరాతి దినేష్, పతికె రమేష్, ఆకుల రాజేశ్వర్, బరిగెల సురేష్, జంగిటి అశోక్, ఎడిపెల్లి రవి,తోట సందీప్, ఎడిపెల్లి మారుతి, బంటి శివాలయం మందిర ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి

బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త





యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్బంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి తెలిపారు. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 14న ఉదయం సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమై గణపతి పూజ, స్వామి వారి అభిషేకం, ఆంజనేయ స్వామి అభిషేకం, స్వామి వారి ఊరేగింపు ఎదుర్కోళ్ల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. అనంతరం బ్రహ్మశ్రీ యలమంచి రాజశేఖర్ శర్మ ఝుర్పుల రాంసింగ్, పున్యాసింగ్ గార్లచే శ్రీ లింగ బసవేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. 15వ తేదీ అగ్ని ప్రతిష్ట, అగ్ని గుండాలు స్వమి వారు అగ్ని గుండంలో ప్రవేశించుట కార్యక్రమాలు పూజారులచే అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. 16న తెల్లవారు జామున స్వామి వారి విమాన రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు విచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని మౌళిక కల్పించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏఆర్పట్లను వివిధ శాఖల అధికారులతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ కోలాట బృందానికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కోలాట కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించి ఆదుకోవాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శ చెక్క వెంకటేశం అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో శ్రీ రేణుకా ఎల్లమ్మ కోలాట బృందం సమావేశం డొప్ప మంజుల అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కళాకారులకు వడ్డీలేని రుణాలను బ్యాంకుల ద్వారా అందించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో కళాకారుల కోసం ఆడిటోరియం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పల్లె లక్ష్మమ్మ, బక్క జయమ్మ, డొప్పు దుర్గమ్మ, గదేశ్వరీ, బోయ పెంటమమ, చెక్క ఈశ్వరమ్మ, జయలక్ష్మి, అనిల్, లక్ష్మి, జయమ్మ, పారిజాత, బి.పారిజాత, లాణ్య, సునీత, యాదమ్మ, శంకరమ్మ, పద్మ, అండాలు తదితరులున్నారు.

## కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని ఇందుర్తి, మేటిచంద్రాపురం, తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి గ్రామాల్లో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను విస్మరిస్తుందని, కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు, రుణమాఫీ, బ్యాంకు రుణాలు, రైతుబంధు లాంటి పథకాలు రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలన్ని కౌలు రైతులకు వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో కౌలు రైతులందరూ ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిసు_న్నారన్నారు. రైతుబంధు మాదిరిగా భూమి లేని కౌలు రైతులందరికీ రైతుబంధు, కౌలు బంధు పథకం అమలు చేయాలన్నారు. క్రిమిసంహారక మందులు, విత్తనాలు ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పునూతల వెంకటయ్య, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, జంగారెడ్డి, కాగు వెంకటయ్య, రాజయ్య, ఆయిలి కృష్ణ, అయిలి సోమయ్య, నాగిళ్ల ఫకీర్, వడ్లకొండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ - సుంకిశాల రోడ్డుకు రూ.23 లక్షలు మంజూరు

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండల కేంద్రం నుండి సుంకిశాలకు వెల్లె బీటీ రోడ్డు పూర్తిగా ద్వసం కావడంతో మండల ప్రజల కోరిక మేరకు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి చోరవ తీసుకుని ప్రభుత్వం ద్వారా రూ.23లక్షలు మంజూరి చేసినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ చేరికలోకి వరుస చేరికలు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ముక్కెర్ల మల్లేష్ కొంపెల్లి నరసింహ, కొంపెల్లి వినోద్, కొంపెల్లి సాయి, తొంట పూలమ్మ వారితో పాటు మరో 10 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మణ్ అండ్ బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనరిగి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో రామకృష్ణారెడ్డి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, వార్డు మెంబర్ గనగాని యాదగిరి, టిఆర్ఎస్ నాయకులు ఎలుగు సోమయ్య, గుండు యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన సత్తయ్య, మామిడి వెంకటేష్, ముక్కెర్ల ప్రవీణ్, ముక్కెర్ల స్వామి, ముక్కెర్ల ముచ్చగిరి, కొంపెల్లి రవి, గనగాని రమేష్, నాయన ఉపేందర్ పాల్గొన్నారు .

## ఈ నెల 15 నుంచి బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కల్యాణోత్సవాలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఈ నెల 15 నుంచి స్వామి వారి కల్యాణోత్సవాలను నిర్వహించాలని ఆలయ కమిటీ సమావేశం నిర్ణ యించింది. శనివారం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ సుర్కంటి మహేందం రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కమిటీ సమావేశంలో వేద పండితులు కల్యాణోత్సవ ముహుర్తాన్ని ఖరారు చేశారు. కల్యాణోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని తీర్మాణించారు. అనంతరం కల్యాణోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు, కోశాధికారి సుర్కంటి కనకారెడ్డి, బడుగు మాణిక్యం, కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, నాయకులు ఉష్కాగుల రమేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, పిల్లలమర్రి మధుసూదన్, కానుగు శేఖర్, కోడెం రాములు, బొబ్బిళ్ల శ్రీనివాసులు, గట్టు పవన్, శెవ్వగోని వెంకటేశం, చిలువేరు శ్రీశైలం, మునుకుంట్ల జంగయ్యగౌడ్ తదితరులున్నారు.

## మత్స్య కారులకు గ్రూప్ ప్రమాద బీమా

చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మత్స్య కారులకు నేషనల్ ఫిషరిస్ డెవలప్‌మెంట్ బోర్డు, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన గ్రూపు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం కింద మత్స్య కార్మికులకు మంజూరు అయిన బాండ్లను శనివారం లక్కారంలో మత్స్య కార్మికులకు డిఎఫ్ఓ రాజారాం అందజేశారు. ఈ పథకాన్ని ప్రతి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంఘం అద్యక్షులు పాశం సంజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాశం కృష్ణ, పాశం రఘుపతి, మత్స్య శాఖ అధికారి రవినాయక్, డైరెక్టర్లు పాశం లిం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశ్వీరదించిన గొంగిడి మహేందర్‌రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఎండి సలీం కుమార్తె వివాహం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్‌లో నూతన వధూవరులను బీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు తది తరులు పాల్గొన్నారు. అదేవిదంగా ఎండి. సలీం కుమార్తె పెళ్ళి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, పడాల శ్రీకాంత్, ఆదిమూలం శ్రీనివాస్, దుగ్యాల రవికుమార్, బోరెడ్డి సంతోష్‌రెడ్డి ఆశీర్వదించారు.

## అంకిరెడ్డిగూడెంలో దివీస్ ఉచిత పశువైద్య శిబిరం

చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలో దివీస్ యాజమాన్యం సహకారంతో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచు ముద్దం సుమిత్ర సత్తయ్య ప్రాంరభించారు. ఈ సందర్బంగా డా॥శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, మేకలు,గొర్రె జీవాలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## స్నేహమంటే ఇదేరా ...

### -మిత్రుడి కుటుంబానికి రూ.33,330ల ఆర్థిక సహాయం

మోత్కూరు, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు 1988-89 పూర్వ విద్యార్థులు తమ బ్యాచ్‌కు చెందిన తమ తోటి చదువుకున్న స్నేహితుడు ఎం.డీ.జహంగీర్ మోత్కూరు వాస్తవ్యుడు యాక్సిడెంట్‌లో దుర్మరణం చెందాడు. దీంతో జహంగీర్ కుటుంబానికి తన తోటి విద్యార్థులు అండగా నిలిచారు. కుటుంబానికి తమ బ్యాచ్‌లోని విద్యార్థులంతా కలిసి రూ.33,330లను అందజేసి తమ స్నేహ శీలిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బండ నర్సి రెడ్డి, పులిపాటి రమేష్, ఎడ్ల శ్రీను, బయ్యని రాజు మహ్మద్ అలీ, అవుశెట్టి సుధాకర్,అక్కెనపల్లి రాంబాబు, ముత్తినేని రాజేష్, బిరుదు శ్రీనివాస్, సోమ నరేందర్, బిల్‌కిస్ బేగం, ఉమా కుమారి, జయశ్రీ, సుమలత, గీతా రాణి, శ్రీదేవీ, తదితరులు పాల్గొన్నారు.